http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

గురువారం 21 నవంబర్ 2024

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad






## కాళేశ్వరం విచారణకు కేసీఆర్ రావాల్సిందేనా

- కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్‌లో అవినీతి, అక్రమాలు జరిగాయంటూ ఆరోపణలు
- రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ చంద్రఘోష్ కమిషన్‌విచారణను స్పీడప్ చేసింది.
- ఆరోపణలు, అక్రమాలకు సంబంధించి ఇప్పటికే పలువురు అధికారులను విచారించింది కమిషన్
- ప్రాజెక్టు పనుల్లో అవకతవకలపై విచారణ జరిపేందుకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఈ నెల 21న మరోసారి హైదరాబాద్‌కు రాబోతుందట

కరీంనగర్

కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ విచారణ హీట్ క్రియేట్ చేస్తోంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్‌లో అవినీతి, అక్రమాలు జరిగాయంటూ.. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ చంద్రఘోష్ కమిషన్‌విచారణను స్పీడప్ చేసింది. ఆరోపణలు, అక్రమాలకు సంబంధించి ఇప్పటికే పలువురు అధికారులను విచారించింది కమిషన్. ప్రాజెక్టు పనుల్లో అవకతవకలపై విచారణ జరిపేందుకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఈ నెల 21న మరోసారి హైదరాబాద్‌కు రాబోతుందట. వచ్చే నెల - మిగతా3లో

# కేటీఆర్ జైలుకే

- చంద్రమండలానికి వెళ్లి ఫిర్యాదు చేసినా... కేటీఆర్ ఊచలు లెక్కపెడతారు
- రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- భూసేకరణపై కుట్రలు చేసినందుకు ఊచలు లెక్కపెడతారన్న సీఎం
- డ్రగ్స్ దొరికితే కేసులు పెట్టవద్దా? అని ప్రశ్న
- కేసీఆర్ అసెంబ్లీకి వస్తే అన్ని లెక్కలు చెబుతామన్న రేవంత్ రెడ్డి
- వేములవాడలో బండి సంజయ్‌పై తీవ్రస్థాయిలో మండిపడిన రేవంత్ రెడ్డి
- రెండుసార్లు గెలిపిస్తే సంజయ్ చేసిందేమీ లేదని విమర్శ
- కేసీఆర్‌ను గద్దె దించాలని సిరిసిల్ల పాదయాత్రలో నిర్ణయించుకున్నానన్న సీఎం
- కేసీఆర్ వేములవాడ రాజన్నను కూడా మోసం చేశారని ఆగ్రహం
- మనసులో మాట బయటపెట్టిన సీఎ రేవంత్



వేములవాడ

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌నుద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో వేములవాడలో నిర్వహించిన ప్రజా విజయోత్సవ సభలో ఆయన పాల్గొన్నారు. మిడ్‌మానేరు నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తామని ఈ సందర్భంగా సీఎం హామీ ఇచ్చారు. కొన్నేళ్లుగా వాయిదా పడుతూవస్తున్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. తమ మంత్రులు ఎప్పటికప్పుడు ప్రాజెక్టులపై సమీక్షిస్తారని చెప్పారు. ప్రజలకు మంచి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రేవంత్ రెడ్డి తెలిపారు. అదే సమయంలో కేటీఆర్ లక్ష్యంగా సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఢిల్లీకి కాదు.. చంద్ర మండలానికి వెళ్లి ఫిర్యాదు చేసినా తప్పు చేస్తే అరెస్ట్ అవడం ఖాయమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వేములవాడ గుడిచెరువులో ఏర్పాటు చేసిన ప్రజా విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ... భూసేకరణపై కుట్ర - మిగతా3లో



## మరో మార్గంలో కొత్తగా వందే భారత్ రైలు

- ప్రారంభించనున్న ప్రధాని మోదీ
- ఇప్పటికే సెమీ హైస్పీడ్ రైలు దేశవ్యాప్తంగా 50కిపైగా మార్గాల్లో దూసుకుపోతున్నది.
- ప్రస్తుతం ఈ కొత్త రైళ్లకు ప్రయాణికుల నుంచి ఆదరణ
- ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్ లింక్‌లో కశ్మీర్ నుంచి న్యూఢిల్లీకి అనుసంధానించే వందే భారత్ రైలును వచ్చే ఏడాది జనవరిలో ప్రారంభం
- 272 కిలోమీటర్ల యూఎస్‌బీఆర్ఎల్ ప్రాజెక్ట్‌లో రైల్వే 255 కిలోమీటర్ల పూర్తయ్యింది




## ఈసీ కొరడా... ఏడుగురు పోలీసుల సస్పెండ్

- సమాజ్‌వాదీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఓటర్ గైడ్‌లైన్స్ ఉల్లంఘనకు పోలీసులను తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్టు ఆదేశాలు
- "అర్హత కలిగిన ఓ ఒక్కరిని ఓటు వేయకుండా అడ్డుకోరాదు
- ఓటింగ్ సమయంలో ఎలాంటి వివక్షను సహించేది లేదు
- దోషిగా తేలితే వారిపై కఠిన చర్యలు ఉంటాయి"
- ఎన్నికల కమిషన్ ఒక ప్రకటనలో స్పష్టం

## వణుకుతున్న హైదరాబాద్

తెలంగాణలో రాత్రిపూట ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి.

3 రోజులుగా చలి తీవ్రత పెరిగిపోయింది

ముఖ్యంగా హైదరాబాద్ నగరం చలికి వణికిపోతోంది

అటు తెలంగాణ వ్యాప్తంగా చలి తీవ్రత పెరిగింది.



## గ్యాంగ్‌స్టర్ల రాజధానిగా ఢిల్లీ

- నేరస్థులు, దోపిడీదారులు, గూండాలకు భయం లేకుండా పోయింది
- ఎప్పుడైనా కాల్పులు జరుపుతాం, ఎవరినైనా చంపుతాం, ఎవరినానా పొడుస్తాం అనుకుంటున్నారు
- ఢిల్లీలో శాంతిభద్రతల పరిస్థితి దిగజారింది
- ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి ఘాటు విమర్శలు





## మావోయిస్టు అగ్రనేత కీలక నిర్ణయం

- రంగంలోకి పోలీసులు
- ఒడిశా స్టేట్ ఒపెన్ యూనివర్సిటీ ద్వారా ఎమ్ఏ పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్ చేయాలి
- జైల్లో మొత్తం ఆరుగురు ఖైదీలు ఉన్నత విద్యను అభ్యసించాలని నిర్ణయం
- ఒడిశాలోని వివిధ జిల్లాల్లో జరిగిన విధ్వంసాల్లో మావోయిస్టు అగ్రనేత సవ్యసాచి పాండ ప్రమేయం ఉందనే అరోపణలు


## కేసీఆర్ కలుపు మొక్క కాదు కల్పవృక్షం

- సీనియర్ కాంగ్రెస్ నాయకులను తొక్కుకుంటా అడ్డదారుల ముఖ్యమంత్రి అయ్యావు
- గెలిచిన తర్వాత పేదలను రైతులను తొక్కుకుంటూ అధికారం అనుభవిస్తున్నావు
- రేవంత్ రెడ్డి మాటల్లో శబ్దం ఎక్కువ విషయం తక్కువ
- పరిపాలన చేయడం చేతకాక ఫ్రస్టేషన్‌లో తిట్ల పురాణం అందుకుంటున్నాడు
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



# రబీకి అయినా అందేనా?

- పండించిన పంటను గిట్టుబాటు ధరకు విక్రయించుకోడానికి అష్టకష్టాలు పడుతున్న తెలంగాణ అన్నదాత..
- రైతులకు సాగు పెట్టుబడుల కోసం అందించే ఆర్థిక సాయం ' రైతు భరోసాకు నిధులు విడుదల చేస్తుందా..?
- రైతుల ఖాతాల్లో సొమ్ము జమ అవుతుందా..?



నల్గొండ

రాష్ట్ర వ్యాప్తంగా ఖరీఫ్ సీజన్ దాదాపు ముగిసినట్టే. ఇప్పటికే ఖరీఫ్ వరి ధాన్యం మార్కెట్‌ను ముంచెత్తుతోంది. వరి ధాన్యం కొనుగోళ్ల గురించి సర్కారు చెబుతున్న మాటలకు, క్షేత్ర స్థాయిలో మిల్లర్ల వ్యవహార శైలికి ఏ మాత్రం పొంతన లేదు. పండించిన పంటను గిట్టుబాటు ధరకు విక్రయించుకోడానికి అష్టకష్టాలు పడుతున్న తెలంగాణ అన్నదాత.. రబీ సీజన్ కు సిద్ధమవుతున్నాడు. ఖరీఫ్‌లో సాయం అందని రైతాంగానికి ప్రభుత్వం కనీసం రబీ సీజన్ లోనైనా రైతులకు సాగు పెట్టుబడుల కోసం అందించే ఆర్థిక సాయం ' రైతు భరోసా ' కు నిధులు విడుదల చేస్తుందా..? రైతుల ఖాతాల్లో సొమ్ము జమ అవుతుందా..? అన్న అనుమానాలు అన్నదాతల నుంచి వ్యక్తమవుతున్నాయి. గత ఏడాది డిసెంబరులో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, తమ ఎన్నికల హామీల్లో - మిగతా3లో

# ఈసీ కొరడా... ఏడుగురు పోలీసుల సస్పెండ్

న్యూఢిల్లీ: ఉత్తరప్రదేశ్ ఉప ఎన్నికల్లో ఓటర్ గుర్తింపు కార్డుల తనిఖీలకు సంబంధించి బుధవారంనాడు తలెత్తిన వివాదంపై ఎన్నికల కమిషన్ కొరడా ఝళిపించింది. సమాజ్‌వాదీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఓటర్ గైడ్‌లైన్స్ ఉల్లంఘనకు పాల్పడిన ఏడుగురు పోలీసులను తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్టు ఆదేశాలిచ్చింది. సస్పెండైన వారిలో కాన్పూర్, ముజఫర్‌నగర్ జిల్లాలకు చెందిన చెరో ఇద్దరు అధికారులు, మొరాదాబాద్ నుంచి ముగ్గురు అధికారులు ఉన్నారు.

"అర్హత కలిగిన ఓ ఒక్కరిని ఓటు వేయకుండా అడ్డుకోరాదు. ఓటింగ్ సమయంలో ఎలాంటి వివక్షను సహించేది లేదు. ఫిర్యాదు అందితే వెంటనే విచారణ ఉంటుంది. దోషిగా తేలితే వారిపై కఠిన చర్యలు ఉంటాయి" అని ఎన్నికల కమిషన్ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఎన్నికల స్వేచ్ఛగా, సజావుగా జరిగేలా చూడాలని రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి, ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులను ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఆదేశించారు. ఫిర్యాదులు అందిన తక్షణమే చర్యలు తీసుకోవాలని, తీసుకున్న చర్యలను ఫిర్యాదుదారుని ట్యాగ్ చేస్తూ సోషల్ మీడియాలో తెలియజేయాలని కూడా ఆయన ఆదేశాలు ఇచ్చారు. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్, కతెహారి, ఖైర్, కుందర్కి, కర్హాల్, మజవాన్, మీరాపూర్, ఫుల్పూర్, సిసామౌ అసెంబ్లీ నియోజకవర్గాల్లో బుధవారం ఉప ఎన్నికల పోలింగ్ జరుగుతోంది.




**అఖిలేష్ ఫిర్యాదు**

పోలీసు అధికారులు చట్టవిరుద్ధంగా ఓటర్ కార్డులు, ఆధార్ కార్డులు తనిఖీ చేస్తున్నారని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ ఈసీకి ఫిర్యాదు చేశారు. కొన్ని కమ్యూనిటీలను ఓటు వేయకుండా నిరోధిస్తున్నారని, దీనిపై ఈసీ చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం అఖిలేష్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ, చాలాచోట్ల తాము ఫిర్యాదులు చేశామని, ఏమి చేసైనా సరే నెగ్గాలని బీజేపీ కోరుకుంటోందని, అధికార యంత్రాగంపై ఒత్తిడి తెస్తోందని ఆరోపించారు.

# మరో మార్గంలో కొత్తగా వందే భారత్ రైలు

భారతీయ రైల్వేశాఖ కొత్తగా మరో రూట్‌లో వందే భారత్ రైలును ప్రవేశపెట్టనున్నది. ఇప్పటికే సెమీ హైస్పీడ్ రైలు దేశవ్యాప్తంగా 50కిపైగా మార్గాల్లో దూసుకుపోతున్నది. ప్రస్తుతం ఈ కొత్త రైళ్లకు ప్రయాణికుల నుంచి ఆదరణ లభిస్తున్నది. ఈ క్రమంలోనే మరికొద్ది మార్గాల్లో రైల్వేశాఖ సెమీ హైస్పీడ్ రైళ్లకు శ్రీకారం చుట్టబోతున్నది. ఉధంపూర్–శ్రీనగర్–బారాముల్లా రైల్ లింక్‌లో కశ్మీర్ నుంచి న్యూఢిల్లీకి అనుసంధానించే వందే భారత్ రైలును వచ్చే ఏడాది జనవరిలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభిస్తారని రైల్వేశాఖ సహాయ మంత్రి రవ్‌నీత్ సింగ్ తెలిపారు. ఈ రైలు ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన రైల్వే వంతెన చీనాబ్ రైలు వంతెనగుండా వెళ్తుందని పేర్కొన్నారు.

272 కిలోమీటర్ల యూఎస్‌బీఆర్‌ఎల్ ప్రాజెక్ట్‌లో రైల్వే 255 కిలోమీటర్ల పూర్తయ్యింది. కత్రా, రిసియా మధ్య 17 కిలోమీటర్లు డిసెంబర్ నాటికి పూర్తి కావాల్సి ఉంది. ఈ ఏడాది చివరి వరకు ప్రాజెక్టు పూర్తవుతుందని అధికారులు పేర్కొన్నారు. ప్రతి అంశాన్ని పరిశీలించాల్సి ఉందని.. ఇప్పటికే సాంకేతిక బృందాలు తనిఖీ చేసి ప్రామాణికంగా




ఉండేలా చూస్తున్నారన్నారు. ప్రధాని షెడ్యూల్ ప్రకారం.. జనవరిలో వందే భారత్ రైలు ప్రారంభోత్సవం ఉంటుందని రైల్వేమంత్రి రవ్‌నీత్ సింగ్ పేర్కొన్నారు. ప్రతి అంశాన్ని పరిశీలించిన తర్వాతే ప్రారంభోత్సవం తేదీని నిర్ణయించన్నట్లు మంత్రి పేర్కొన్నారు. చలికాలంలో హైవేపై ట్రక్కులు, వాహనాల ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. ఈ ప్రాజెక్టు లోయలో ప్రజలకు ఎంతో ఊరట కలుగుతుందన్నారు. పర్యాటకానికి ప్రోత్సాహకం అందిస్తుందన్నారు. ఇది కశ్మీర్ ప్రజలకు ఎన్‌డీఏ ప్రభుత్వం, ప్రధానమంత్రి ఇచ్చిన బహుమతి అని పేర్కొన్నారు. గతంలో ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయని.. గత ఎనిమిదేళ్లలో పనులు వేగవంతం చేశామన్నారు. ప్రాజెక్ట్‌లో పాలుపంచుకున్న ఉద్యోగులు, అధికారుల త్యాగాలు, కృషిని మంత్రి గుర్తు చేశారు. డిసెంబరు 25 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ సమావేశాల్లోనూ ఈ ప్రాజెక్టుపై చర్చిస్తామన్నారు. ఇక వందేభారత్ టికెట్ ధర విషయానికి వస్తే.. ఢిల్లీ నుంచి కశ్మీర్‌కు కేవలం రూ.1,500 నుంచి రూ.2100గా నిర్ణయించినట్లు తెలుస్తున్నది. రైలు మార్గమధ్యలో జమ్మూ, శ్రీమాతా వైష్ణోదేవి కత్రాలో స్టాప్స్ ఉంటాయన్నారు. ప్రాజెక్టు అపారమైన పర్యాటక సామర్థ్యం కలిగి ఉందని.. ఈ ప్రాంతంలో పర్యాటకాన్ని పెంచుతుందన్నారు.

# దేశ రాజధాని మార్చాలంటూ కొత్త డిమాండ్

**తిరువనంతపురం :** దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యం తారాస్థాయికి చేరుతోంది. ఇక్కడ విపరీతంగా కాలుష్యం నమోదవుతోంది. చుట్టుపక్కల పరిశ్రమలు.. హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన రైతులు తమ పంట వ్యర్థాలను తగలబెట్టడం వల్ల విపరీతంగా కాలుష్యం నమోదవుతున్నది. దీనికి చలి కూడా తోడు కావడంతో ఢిల్లీలో గాలి నాణ్యత మరింత క్షీణించింది. దీంతో అక్కడి ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు.. వృద్ధులు, చిన్నారులు శ్వాస కోశ సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యుడు శశి థరూర్ వినూత్న డిమాండ్ తెరపైకి తీసుకువచ్చారు. " ఢిల్లీలో కాలుష్యం విపరీతంగా పెరుగుతుంది. గాలి పీల్చడానికి అనువుగా లేకుండా పోతుంది. చాలామంది శ్వాస కోశ సంబంధిత వ్యాధుల బారిన పడి ఇబ్బంది పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో దేశ రాజధానిగా ఢిల్లీ నగరాన్ని కొనసాగించాలా?" అంటూ ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. ఢిల్లీలో వాయు కాలుష్యం పెరుగుతోంది. ఈ ఏడాది మరింత ప్రమాదకర స్థాయికి చేరుకుంది. గాలి నాణ్యత సూచి ఏకంగా 500 మార్క్ ను చేరుకుంది.. ఈ వాయు కాలుష్యానికి దట్టమైన పొగ మంచు తోడైంది. దీంతో గాలి నాణ్యత అధ్వానంగా మారింది. వాయు కాలుష్యం వల్ల ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో శశిథరూర్ కేంద్రంపై తీవ్రస్థాయిల విమర్శలు చేశారు.. ఇలాంటి పరిస్థితుల్లో ఢిల్లీ నగరాన్ని దేశ రాజధానిగా ఎందుకు కొనసాగించాలని ఆయన ప్రశ్నించారు. " ఢిల్లీ ప్రపంచం లోనే అత్యంత కాలుష్య నగరంగా నిలిచింది. ఇక్కడ అత్యంత ప్రమాదకర కాలుష్య కారకాలు నాలుగు రెట్లు పెరిగాయి. ప్రపంచంలో అత్యంత కాలుష్య నగరాల్లో బంగ్లాదేశ్ రాజధాని ఢాకా రెండో స్థానంలో ఉంది. ఆ నగరంతో పోల్చి చూస్తే ఢిల్లీలో ఐదురెట్ల స్థాయిలో ప్రమాదకర కాలుష్యం ఉంది. కొన్ని సంవత్సరాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. కేంద్రం పట్టించుకోవడం లేదు. ఇది అత్యంత విడ్డూరంగా ఉంది. నవంబర్ నుంచి జనవరి వరకు ఢిల్లీ నగరంలో నివాసం ఉండడానికి అవకాశం లేకుండా పోతోంది. ఇక మిగతా రోజుల్లోనూ ఇక్కడ జీవన సాగించడం అంతంత మాత్రం గానే ఉంది. ఇలాంటి పరిస్థితుల మధ్య ఢిల్లీని దేశ రాజధానిగా ఎందుకు కొనసాగించాలి" అని శశి థరూర్ ట్విట్టర్ వేదికగా ప్రశ్నించారు. ఢిల్లీలో కాలుష్యం పెరిగిన నేపథ్యంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 500 మార్క్ కు చేరుకుంది. మంగళవారం ఉదయం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 494 కు చేరుకుందని అధికారులు చెబుతున్నారు. నవంబర్ నెలలో ఇదే అత్యధికమని వారు వివరిస్తున్నారు. కాలుష్యం పెరగడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. కళ్ళల్లో మంటలు, విపరీతమైన దురద, గొంతులో నొప్పితో ఇబ్బంది పడుతున్నారు. ఇక రాజధాని ప్రాంతం మొత్తం గాలి పీల్చడానికి అనువుగా లేకుండా పోయింది. దట్టమైన పొగ మంచు నగరాన్ని మొత్తం కమ్మేస్తోంది.. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 500 మార్క్ చూపించడం.. ఇది సివియర్ ప్లస్ కేటగిరీని సూచిస్తోందని అధికారులు చెబుతున్నారు. కాగా, ఢిల్లీలో పొగ మంచు, కాలుష్యం పెరిగిపోవడంతో భారత వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది.

# 22, 23 తేదీల్లో భారత్‌కు పుతిన్

**న్యూఢిల్లీ :** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ త్వరలో భారత్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటనకు సంబంధించిన అవకాశాలను అన్వేషిస్తున్నాయని, అయితే అది ఇంకా ఖరారు కాలేదని దౌత్య వర్గాలు తెలిపాయి. ఈ ఏడాది జూలైలో ప్రధాని నరేంద్ర మోదీ మాస్కో పర్యటన సందర్భంగా పుతిన్‌ను కలిసినపుడు భారత్‌కు రావల్సిందిగా ఆయనను ఆహ్వానించారు. క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ ఈ పరిణామాన్ని ధృవీకరించారు. పుతిన్ భారత పర్యటన తేదీలను త్వరలో ప్రకటిస్తామని చెప్పారు. 2022లో రష్యా–ఉక్రెయిన్ యుద్ధం మొదలైన తర్వాత పుతిన్ భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ చివరిసారిగా డిసెంబర్ 6, 2021న న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో కలిసి 21వ భారత్–రష్యా వార్షిక శిఖరాగ్ర సదస్సు కోసం భారతదేశాన్ని సందర్శించారు. కాగా, ఇప్పటి వరకు పుతిన్ పర్యటనపై మీడియాలో వచ్చిన కథనాలపై భారత్ అధికారికంగా స్పందించలేదు. అక్టోబరు 22–23 తేదీల్లో ప్రధాని మోదీ రష్యాలో పర్యటించిన కొద్ది రోజుల తర్వాత పుతిన్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారత పర్యటన రానుంది. రష్యా ఫెడరేషన్ అధ్యక్షతన కజాన్‌లో జరిగిన 16వ బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోదీ రష్యా వెళ్లారు. ఈ ఏడాది జులైలో ప్రధాని మోదీ మాస్కోను సందర్శించారు. 2024లో తొలిసారిగా ఆ దేశాన్ని సందర్శించారు. 22వ భారత్–రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశం నేపథ్యంలో ఈ పర్యటన జరిగింది. రష్యా మీడియా నివేదికల ప్రకారం, ఉక్రెయిన్‌లో యుద్ధ నేరాలకు పాల్పడినందుకు పుతిన్‌కు



అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసిసి) అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. రోమ్ శాసనం ప్రకారం, కోర్టు స్థాపక ఒప్పందం, ఎఅఅ సభ్యులు అరెస్టు వారెంట్ జారీ చేసినట్లు, అనుమానితులను నిర్బంధించడానికి బాధ్యత వహిస్తారు. అయితే, భారతదేశం రోమ్ శాసనంపై సంతకం చేయలేదు. ఆమోదించలేదు. అందుకే పుతిన్ భారత్ పర్యటనను ఎంచుకున్నట్లు కథనాలు పేర్కొన్నాయి.


## ఆ వాయిస్ నాది కాదు.. అదంతా బీజేపీ కుట్ర..

## బిట్‌కాయిన్ వివాదంపై సుప్రియా సూలే



ఆమె అక్రమ బిట్‌కాయిన్ లావాదేవీలకు పాల్పడినట్లు బీజేపీ చేస్తున్న ఆరోపణలను ఎన్సీపీ నాయకురాలు సుప్రియా సూలే కొట్టిపారేశారు. బీజేపీ వెల్లడించిన ఆడియో క్లిప్స్‌లో ఉన్నది తన వాయిస్ కాదని, అదంతా బీజేపీ కుట్ర అని ఆమె చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేసిన అనంతరం సుప్రీయా సూలే మీడియాతో మాట్లాడుతూ.. బిట్ కాయిన్ల గురించి ప్రచారంలో ఉన్న వాయిస్ నోట్స్, సందేశాలన్నీ నకిలీవని అన్నారు. కావాలనే బీజేపీ ఎంపీ సుధాంశు త్రివేది తనపై బురదజల్లే ప్రయత్నం చేశారని సూలే విమర్శించారు. ఈ విషయంలో ఎలాంటి ఆధారాలు లేవు కాబట్టి పోలీసులు తనను అరెస్టు చేయరనే నమ్మకం ఉందని వ్యాఖ్యానించారు. దీనిపై ఇప్పటికే సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేశానని, తనపై అసత్య ఆరోపణలు చేసినందుకు ఎంపీ సుధాంశు త్రివేదికి పరువునష్టం దావా నోటీసులు పంపానని వెల్లడించారు. ఈ విషయంపై ఎక్కడ సమాధానం చెప్పేందుకైనా తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. ఈ ఆరోపణలపై ఎన్సీపీ నేత అజిత్ పవార్ మాట్లాడుతూ.. తన సోదరి సుప్రియా వాయిస్ ఎలా ఉంటుందో తనకు తెలుసునని అన్నారు. ఆడియో క్లిప్‌లలో ఆమె వాయిస్ డబ్బింగ్ చేసినట్లుగా లేదని.. దీనిపై విచారణకు మద్దతిస్తున్నానని పేర్కొన్నారు. మరోవైపు ఎన్సీపీ (ఎస్పీ) చీఫ్ శరద్ పవార్ తన కుమార్తెకు మద్దతు ఇస్తూ.. ఇలాంటి నిరాధార ఆరోపణలు చేయగల సామర్థ్యం కేవలం బీజేపీకి మాత్రమే ఉందని విమర్శించారు. మంగళవారం బీజేపీ ఎంపీ సుధాంశు త్రివేది మీడియాతో మాట్లాడుతూ.. పలు ఆడియో క్లిప్‌లను వినిపించారు. సుప్రియా సూలే, మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ నానా పటోలే, మాజీ పోలీసు కమిషనర్, ఇతరులతో కలిసి అక్రమ బిట్‌కాయిన్ లావాదేవీలకు పాల్పడ్డారని ఆరోపించారు. మాజీ పోలీసు అధికారి, డీలర్‌కు మధ్య జరిగిన చాట్‌ల స్క్రీన్‌షాట్‌లను కూడా చూపించారు. ఎన్నికల ఫలితాలను ప్రతిపక్ష మహా వికాస్ అఘాడికి అనుకూలంగా మార్చడానికి కుట్ర పన్నారని ఆరోపించారు.

## మావోయిస్టు అగ్రనేత కీలక నిర్ణయం..



**భువనేశ్వర్ :** ఒడిశాలోని బెర్హంపూర్ జైలులో జీవిత ఖైదు అనుభవిస్తున్న మావోయిస్ట్ అగ్రనేత సవ్యసాచి పాండ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఒడిశా స్టేట్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా ఎమ్ఏ పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్ చేయాలనుకుంటున్నట్లు ఆయన జైలు అధికారులకు తెలిపారు. ఈ నేపథ్యంలో బెర్హంపూర్ సర్కిల్ జైలు ఎస్పీ డీఎన్ బరిఖ్ బుధవారం స్పందించారు. జైల్లో మొత్తం ఆరుగురు ఖైదీలు ఉన్నత విద్యను అభ్యసించాలని నిర్ణయించారని చెప్పారు. ఈ నేపథ్యంలో ఈ ఖైదీలను సంబంధించిన పత్రాలను ఇప్పటికే యూనివర్సిటీకి పంపినట్లు ఆయన వివరించారు. వీరి పేర్లు యూనివర్సిటీలో ఎన్ రోల్ కాగానే.. ఈ కోర్సుకు సంబంధించిన స్టడీ మెటిరియల్ అందజేస్తామని చెప్పారు. జైల్లోనే వారు స్వయంగా చదువుకుని.. ఈ పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. రెండేళ్ల క్రితమే సవ్యసాచి పాండ ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా బీఏ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారని జైలు ఎస్పీ గుర్తు చేశారు. అలా బీఏ పట్టా అందుకున్న.. ఆయన ఎమ్ఏ పట్టా అందుకునేందుకు కష్టపడుతున్నారని చెప్పారు. సవ్యసాచి పాండ వయస్సు ప్రస్తుతం 55 ఏళ్లు అని జైలు ఎస్పీ స్పష్టం చేశారు. ఏమ్ఏ చదువుతున్న వారిలో ఇద్దరు ఖైదీలు ప్రస్తుతం విచారణను ఎదుర్కొంటున్నారన్నారు. ఒడిశాలోని వివిధ జిల్లాల్లో జరిగిన విధ్వంసాల్లో మావోయిస్టు అగ్రనేత సవ్యసాచి పాండ ప్రమేయం ఉందనే అరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో 2014, జులై 14న పాండను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం అతడికి స్థానిక కోర్టు జీవిత ఖైదు విధించింది. నాటి నుంచి ఆయన బెర్హంపూర్ జైల్లోనే శిక్షను అనుభవిస్తున్నారు. మరోవైపు దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. అందులోభాగంగా 2026, మార్చి మాసాంతానికి దేశంలో మావోయిస్టులు లేని దేశంగా మార్చాలని మోదీ, అమిత్ షా ద్వయం లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ఆ క్రమంలో ఇప్పటికే దేశంలోని వివిధ రాష్ట్రాల్లో.. మావోయిస్టులను నిర్మూలించారు. జార?ండ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్, మధ్యప్రదేశ్, కేరళ, తమిళనాడు తదితర రాష్ట్రాల్లో వీరి జాడ ఎక్కడ లేకుండా పోయింది. కానీ ఛత్తీస్ గఢ్ లో మావోయిస్టుల ప్రభావం కొద్దిగా ఉంది. ఈ నేపథ్యంలో అబూజ్ మాడ్ లో మావోయిస్టుల ఏరివేతకు కేంద్రం కంకణం కట్టుకుంది. దీంతో ఇటీవల కాలంలో ఆ రాష్ట్రంలో వరుస ఎన్ కౌంటర్లు చోటు చేసుకుంటున్నాయి. దాంతో మావోయిస్టులకు వరుస దెబ్బ మీద దెబ్బ పడుతుంది. ఇంకోవైపు మావోయిస్టులు లొంగిపోవాలని కేంద్ర ఇప్పటికే పిలుపు ఇచ్చిన సంగతి తెలిసిందే. జన జీవన స్రవంతిలో కలిసి.. దేశ నిర్మాణంలో భాగస్యామ్యం కావాలని మావోయిస్టులను రాష్ట్ర ప్రభుత్వాలు సైతం సూచించిన విషయం విధితమే.

## పెళ్లికి ఒప్పుకోలేదని.. స్కూల్ టీచర్‌ను చంపిన వ్యక్తి

**చెన్నై:** తమిళనాడులో దారుణం జరిగింది. తంజావూర్ జిల్లాలో 26 ఏళ్ల స్కూల్ టీచర్ రమణి హత్యకు గురైంది. 30 ఏళ్ల మదన్ అనే వ్యక్తి ఆమెను హతమార్చాడు. వివరాల్లోకి వెళ్తే.. మల్లీపట్టణం గవర్నమెంట్ స్కూల్‌లో రమణి టీచర్‌గా పనిచేస్తున్నది. అయితే ఇటీవల రమణి, మదన్ కుటుంబ సభ్యులు పెళ్లి కోసం చర్చలు జరిపారు. కానీ పెళ్లి ప్రపోజల్‌ను రమణి నిరాకరించినట్లు తెలుస్తోంది. దీంతో ఆవేశానికి గురైన మదన్.. ఆమెపై అటాక్ చేసినట్లు పోలీసులు తెలిపారు. వ్యక్తిగతమైన కక్షతో మదన్ దాడి చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు, అతన్ని విచారిస్తున్నారు. మెడలో తీవ్రగాయాలైన రమణిని.. ఆస్పత్రికి తరలించారు. కానీ ఆమె మార్గమధ్యంలోనే ప్రాణాలు విడిచింది. పెళ్లికి రమణి నిరాకరించడంతో.. ఆమె స్కూల్‌కు వెళ్లిన మదన్.. తన చేతుల్లో ఉన్న పదునైన ఆయుధంతో మెడపై అటాక్ చేశాడు.

## గ్యాంగ్‌స్టర్ల రాజధానిగా ఢిల్లీ



**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో ఇటీవల కాలంలో కాల్పులు, హత్యా ఘటనలు తరచు చోటుచేసుకోవడంపై కేంద్ర ప్రభుత్వంపై ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి ఘాటు విమర్శలు గుప్పించారు. ఢిల్లీలో శాంతిభద్రతల పరిస్థితి దిగజారిందంటూ కేంద్ర మంత్రి అమిత్‌షాను తప్పుపట్టారు. దేశరాజధాని గ్యాంగ్‌స్టర్ రాజధాని గా మారిందని అన్నారు. "ఢిల్లీ గ్యాంగ్‌స్టర్ల రాజధానిగా మారింది. నేరస్థులు, దోపిడీదారులు, గూండాలకు భయం లేకుండా పోయింది. ఎప్పుడైనా కాల్పులు జరుపుతాం, ఎవరినైనా చంపుతాం, ఎవరినానా పొడుస్తాం అనుకుంటున్నారు. పోలీసులు అచేతనంగా ఉండిపోతున్నారు. ఢిల్లీ శాంతి భద్రతలు అమిత్‌షా చేతిలో ఉన్నప్పుడు ఢిల్లీవాసుల కోసం ఆయన ఏమి చేస్తున్నారు? శాంతిభద్రతల పరిస్థితి క్షీణించింది. దోపిడీలు, హత్యలు నిత్యకృత్యమవుతున్నాయి. అయినా సరే హోం మంత్రికి ఎన్నికల ప్రచారం తప్ప మరొకటి పట్టడం లేదు" అని మీడియాతో మాట్లాడుతూ అతిషి అన్నారు. ఈశాన్య ఢిల్లీలోని సుందర్ నగ్రిలో గత వారం హత్యకు గురైన 28 ఏళ్ల యువకుడి కుటుంబాన్ని ముఖ్యమంత్రి పరామర్శించారు. అనంతరం ఆమె ఢిల్లీలోని శాంతిభద్రతల పరిస్థితిపై మీడియాతో మాట్లాడారు. హతుని కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం ప్రకటించారు.

# కేసీఆర్ కలుపు మొక్క కాదు కల్పవృక్షం

**మహబూబ్‌నగర్ :** వరంగల్ మీటింగ్‌లో తిట్ల పురాణం తప్ప ప్రజలకు, మహిళలకు పనికొచ్చే ఒక మాట కూడా సీఎం రేవంత్ రెడ్డి చెప్పలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కలుపు మొక్క కాదు కల్పవృక్షం అని స్పష్టం చేశారు. కురుమూర్తి దైవదర్శనం అనంతరం మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులను తొక్కుకుంటూ అడ్డదారుల ముఖ్యమంత్రి అయ్యావు. గెలిచిన తర్వాత పేదలను రైతులను తొక్కుకుంటూ అధికారం అనుభవిస్తున్నావు. రేవంత్ రెడ్డి మాటల్లో శబ్దం ఎక్కువ విషయం తక్కువ. రేవంత్ రెడ్డి నిన్న వరంగల్ ప్రసంగంలో 50 సార్లు కేసీఆర్ పేరు జపం చేశాడు. ప్రజలు కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటున్నారు. ఓటమి భయం మొదలై కేసీఆర్‌పై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

కేసీఆర్‌కు రేవంత్ రెడ్డికి నక్కకు నాగలోకానికి ఉన్న వ్యత్యాసం ఉంది. ఈ రాష్ట్రానికి నువ్వు ముఖ్యమంత్రి అయ్యావు అంటే అది కేసీఆర్ పెట్టిన భిక్షనే. కేసీఆర్ ఆదేశిస్తే మూడుసార్లు రాజీనామా చేశాను. పంద్రాగస్టు లోపల పూర్తి రుణమాఫీ నువ్వు చేసుంటే రైతుల కోసం నేను రాజీనామా చేసేవాడిని. నిన్న వరంగల్ సభలో ఏదైనా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తారేమో అని ఆశపడ్డాను. పూర్తి రుణమాఫీ చేస్తానని చెప్తాడేమో అనుకున్నాము కానీ చెప్పలేదని హరీశ్‌రావు పేర్కొన్నారు.

మహబూబ్ నగర్ బిడ్డనని చెప్పుకుంటూ మహబూబ్ నగర్ పేరును చెడగొడుతున్నాడు రేవంత్ రెడ్డి. మాటతప్పి పాలమూరు పేరు చెడగొడుతున్నాడు రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డి అబద్ధాల నోటికి మొక్కాలి. అబద్ధాలు ఆడడమే రేవంత్ రెడ్డి డిఎన్ఏ. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎవరు ఏమీ కోల్పోలేదు అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. రైతుబంధు, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, బతుకమ్మ చీరలు, దళిత



బంధును ప్రజలు కోల్పోయారని హరీశ్‌రావు గుర్తు చేశారు.

**ప్రతిపక్షంపై పగ.. ప్రజలకు దగా..**
**ఇదీ రేవంత్ రెడ్డి తీరు**

పరిపాలన చేయడం చేతకాక ఫ్రస్టేషన్‌లో తిట్ల పురాణం అందుకుంటున్నాడని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రతిపక్షంపై పగ పెంచుకుని, ప్రజలకు దగా చేస్తున్నాడు.. ఇదీ రేవంత్ రెడ్డి తీరు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాలో కురుమూర్తి స్వామిని దర్శించుకున్న అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. కనబడ్డ దేవుడు, మసీదు, చర్చి మీద ప్రమాణం చేసి రుణమాఫీ చేస్తానని మాట తప్పాడు. మాటతప్పి పాలమూరు పేరు చెడగొడుతున్నాడు రేవంత్ రెడ్డి. అబద్ధాలు ఆడడమే రేవంత్ రెడ్డి డీఎన్ఏ. కేసీఆర్ ఆదేశిస్తే మూడుసార్లు రాజీనామా చేశాను. పంద్రాగస్టు లోపల పూర్తి రుణమాఫీ నువ్వు చేసుంటే రైతుల కోసం నేను రాజీనామా చేసేవాడిని. 10 ఏళ్లలో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిన వాళ్ళం. ఎన్ని తిట్లు అయినా మేము భరిస్తాం కానీ ప్రజలను మోసం చేస్తే మాత్రం ఊరుకోం అని హరీశ్‌రావు హెచ్చరించారు.

నువ్వు ఎనుముల రేవంత్ రెడ్డివి కాదు ఎగవేతల రేవంత్ రెడ్డివి. పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చి రూ. 4 వేల కోట్లతో పాలమూరు జిల్లాలో ఆరున్నర లక్షల ఎకరాలకు నీళ్ళు అందించింది కేసీఆర్. 30 లక్షల నుండి కోటి 59 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించే స్థాయికి తెలంగాణ చేరిందంటే అది కేసీఆర్ కృషి అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# కేటీఆర్ జైలుకే..

-మొదటిపేజీ తరువాయి

చేసినందుకు ఊచలు లెక్కపెడతారని హెచ్చరించారు. డ్రగ్స్ తీసుకున్న వారు ఇంట్లో దొరికితే కేసు పెట్టకూడదా? తన బావమరిది తాగి తందనాలు ఆడితే కేటీఆర్ ఎలా సమర్థిస్తారు? విదేశీ మద్యం దొరికితే కేసు పెట్టవద్దా? కేటీఆర్ ఉరుకులాటలు (పరుగులు) గమనిస్తూనే ఉన్నామని, ఎంత దూరం ఉరుకుతారో చూస్తానన్నారు. తన నియోజకవర్గంపై కేసీఆర్‌కు ఎందుకంత కక్ష అన్నారు. తానేమీ లక్షల ఎకరాలు సేకరించడం లేదని, నాలుగు గ్రామాల్లో 1,100 ఎకరాలను మాత్రమే సేకరిస్తున్నామన్నారు.

అభివృద్ధి ప్రాజెక్టుల కోసం సేకరించే భూమికి రైతులకు రెండు రెట్ల పరిహారం ఇస్తామన్నారు. భూములు తీసుకుని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలా పరిహారం ఇవ్వకుండా తప్పించుకోమన్నారు. భూమి మార్కెట్ ధర రూ.10 లక్షలు ఉంటే రూ.30 లక్షల పరిహారం ఇస్తామన్నారు. నష్ట పరిహారం ఎక్కువ ఇస్తే భూయజమానులు తమ భూములు ఇచ్చేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తారన్నారు. పరిశ్రమలు రావాలంటే భూసేకరణ చేయాల్సిందేనన్నారు. తెలంగాణకు పరిశ్రమలు వద్దని బీఆర్ఎస్ కోరుకుంటుందా అని సీఎం ప్రశ్నించారు. ప్రభుత్వంలో ఉంటూ కుట్రలు చేశారంటూ కేటీఆర్‌పై రేవంత్ మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సక్రమంగా పరిహారం ఇవ్వలేదన్నారు. కుట్రలు చేసిన కేటీఆర్ ఊచలు లెక్కపెడతారంటూ హెచ్చరించారు. కేటీఆర్ చేసిన కుట్రలను గమనిస్తున్నామని రేవంత్ పేర్కొన్నారు. ఎంత ఎగురుతావో ఎగురంటూ చురకలంటించారు. కేటీఆర్ తన వైఖరి మార్చుకోవాలని రేవంత్ పరోక్షంగా సూచించారు.

భూసేకరణ చేసి... పరిశ్రమలు తెచ్చి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వడం కేసీఆర్‌కు ఇష్టం లేదా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా భూసేకరణ జరిగిందని గుర్తు చేశారు. భూమిని కోల్పోతున్న రైతులకు మూడు రెట్ల పరిహారం ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. కేసీఆర్‌కు తాను చెప్పేది ఒకటేనని... అసెంబ్లీకి రావాలని... అక్కడ అన్ని లెక్కలు చెబుతామన్నారు. 80 వేల పుస్తకాలు చదివావో కూడా మాట్లాడుదామని ఎద్దేవా చేశారు. రుణమాఫీ లెక్కలు కూడా చెబుతామన్నారు. ఎన్నికల్లో ప్రజలు ఓడించినా కేసీఆర్‌కు బుద్ధి రాలేదని విమర్శించారు.

తాము ఏడాదిలో 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని, ఒక్కటి తక్కువ ఇచ్చినట్లు నిరూపించినా తాను అక్కడే క్షమాపణ చెబుతానని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. కేటీఆర్, హరీశ్ రావు అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. పదేళ్లలో బీఆర్ఎస్ చేయలేని పనులు తాము చేస్తుంటే నొప్పి వస్తోందన్నారు. మీ నొప్పికి మా కార్యకర్తల వద్ద మందు ఉందని, త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సంగతి తేలుస్తామన్నారు. ఎన్నో ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్ హయాంలోనే అన్నారు.

**కేసీఆర్ వేములవాడ రాజన్నను కూడా మోసం చేశారని ఆగ్రహం**

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కరీంనగర్ లోక్ సభ నియోజకవర్గం నుంచి ఆయనను రెండుసార్లు గెలిపిస్తే... ఈసారి కేంద్ర సహాయ మంత్రి కూడా అయ్యారని, కానీ కరీంనగర్ జిల్లాకు కేంద్రం నుంచి చిల్లి గవ్వ తెచ్చారా? అని ప్రశ్నించారు. కరీంనగర్ అభివృద్ధి కోసం ఎప్పుడైనా పార్లమెంట్‌లో మాట్లాడారా? అని నిలదీశారు. అంతకుముందు మూడుసార్లు బీఆర్ఎస్ ఎంపీలు గెలిచి కూడా చేసిందేమీ లేదని విమర్శించారు.

వేములవాడ గుడిచెరువులో ఏర్పాటు చేసిన ప్రజా విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ... కేసీఆర్‌ను గద్దె దించాలని సిరిసిల్ల పాదయాత్రలో నిర్ణయించుకున్నానన్నారు. కేసీఆర్ ప్రజలనే కాదు... వేములవాడ రాజన్ననూ మోసం



చేశాడని మండిపడ్డారు. మిడ్ మానేరు నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో వాయిదా పడుతూ వస్తున్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ నెల 30న మరోసారి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇక్కడకు వచ్చి ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. దేశానికి పీవీ నర్సింహారావు వంటి ప్రధానిని అందించిన గడ్డ కరీంనగర్ అన్నారు. పరిపాలన అంటే ఎలా ఉంటుందో ఆయన చూపించారన్నారు. తెలంగాణను ఇస్తామని సోనియా గాంధీ కరీంనగర్ గడ్డ నుంచే ప్రకటన చేశారని గుర్తు చేశారు. తెలంగాణ బిల్లును ఆమోదింప చేయడంలో కరీంనగర్ బిడ్డ జైపాల్ రెడ్డి కీలక పాత్ర వహించారన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే ఎన్ని ఇబ్బందులు వచ్చినా నెరవేరుస్తుందని పేర్కొన్నారు. పొన్నం ప్రభాకర్‌ను కరీంనగర్ నుంచి గెలిపిస్తే తెలంగాణ సాధించారని కితాబునిచ్చారు.

# రబీకి అయినా అందేనా?

-మొదటిపేజీ తరువాయి

ప్రధానమైనదిగా పేర్కొన్న రైతు భరోసా ( బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధం) కింద సాయమే చేయలేదు. గత ప్రభుత్వం రైతు బంధు కింద ఎకరాకు రూ.5వేల చొప్పున రెండు వ్యవసాయ సీజన్లకు కలపికి ఎకరాకు రూ.10వేలు పెట్టుబడి సాయంగా అందించింది.ఈ మొత్తాన్ని ఎకరాకు రూ.7500 చొప్పున ఏటా ఎకరాకు రూ.15,000 పంటల పెట్టుబడుల కోసం అందిస్తామని పథకం పేరును మార్చి రైతు భరోసా అంటూ హామీ ఇచ్చింది. మరో అడుగు ముందుకేసి కేవలం రైతులకే కాకుండా.. కౌలు రైతులకు కూడా సాయం అందిస్తామని హామీ ఇచ్చింది. రైతులు, కౌలు రైతులకు మాత్రమే కాకుండా.. రైతు కూలీలకు ఏటా రూ.12వేల సాయం అందిస్తామని హామీలు గుప్పించింది.అయితే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒక రబీ, ఖరీఫ్ సీజన్లు ముగిసి ఇపుడు మరో రబీ సీజన్ ముంగిట ఉన్నారు. అధికారంలోకి వచ్చీ రాగానే నాటి రబీ లో గత ప్రభుత్వ మాదిరిగానే ఎకరాకు రూ.5వేల చొప్పున అందించింది. కానీ, ఖరీఫ్ లో పెట్టుబడి సాయం అందివ్వలేదు. రైతుల రుణమాఫీ చేసిన కారణంగా రైతు భరోసాను పక్కన పెటిందన్న విమర్శలు వ్యక్తం అయ్యాయి. కాగా, ప్రస్తుతం రైతులు రబీ (యాసంగి) పంటలకు సిద్ధమవుతున్న తరుణంలో రైతు భరోసాపై అన్నదాతల్లో ప్రశ్నలు మొదలయ్యాయి.తెలంగాణ వ్యాప్తంగా రైతు భరోసా పథకాన్ని అమలు చేయడానికి విధివిధానాలు రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం



మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఎలాంటి భూములకు సాయం చేయాలి..? సాగు యోగ్యమైన భూములు ఎన్ని ఉన్నాయి..? రైతుల సంఖ్య ఎంత..? పెట్టుబడి సాయం ఎవరెవరికి అందివ్వాలి..? అన్న అంశాలే ప్రధాన ఎజెండాగా మంత్రి వర్గ ఉప సంఘం పనిచేసింది.వాస్తవానికి బీఆర్ఎస్ ప్రభుత్వం తమ పదేళ్ల పదవీ కాలంలో రైతు బంధు పథకాన్ని అమలు చేయడం మొదలు పెట్టాక 11 సార్లు రైతులు పెట్టుబడుల సాయం అందించింది. అయితే, గత ప్రభుత్వం సాగులో లేని భూములకు కూడా సాయం అందించింది. ఇలా పదకొండు విడతల్లో సాగులో లేని భూములకు అందించిన రైతు బంధు సాయం ఏకంగా రూ.25,672 కోట్ల రూపాయలు. ఇంత మొత్తాన్ని ఆదా చేసేందుకు సాగుబడిలోని భూములను మినహాయించేలా, పడావు భూములు, అధిక మొత్తం భూమి చేతుల్లో ఉన్న వారిని మినహాయించి అసలు సిసలు రైతులకే సాయం అందేలా నిర్ణయం తీసుకోవాలని మంత్రి వర్గ ఉప సంఘం సిఫారసు చేసినట్లు సమాచారం.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కావొస్తోంది. రబీ సీజన్ ముంగిట ఉన్న రైతుకు సర్కారు పదవీ కాలం ఏడాది పూర్తవుతున్న సందర్భంగానైనా కనికరిస్తుందా లేదా అన్న సంశయంలో రైతులు ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 157.43లక్షల ఎకరాల భూమి ఉంటే, 152.51లక్షల ఎకరాల్లో వివిధ రకాలైన పంటలు సాగవుతున్నట్టు ప్రభుత్వం లెక్క తేల్చింది. కాగా, ఈ భూమి అంతా 74.58 లక్షల మంది పట్టాదారుల చేతుల్లో ఉంది. వాస్తవానికి 90శాతం భూమి (56.11లక్షల ఎకరాలు) అయిదు ఎకరాల్లోపు పట్టాలు ఉన్నదే.అయిదు నుంచి పదెకరాల్లోపు 4.82లక్షల ఎకరాలు, పది నుంచి యాభై ఎకరాల మధ్య 1.17లక్షల ఎకరాల వరకు ఉంది. ఇపుడు రైతులు చేస్తున్న డిమాండ్ కూడా పదెకరాల్లోపు వ్యవసాయ భూములు ఉన్నవారికన్నా రైతు భరోసా సాయం అందించాలనే కావడం గమనార్హం. రాష్ట్రం మొత్తంలో భూ కమతాలు ఉన్న వారిలో పది ఎకరాల వరకు ఉన్న వారు ఏకంగా 97.83 శాతం మంది. పదెకరాల వరకు భూములున్న వారికి సాయం అందిస్తే రూ.1385 కోట్ల బడ్జెట్ అవసరం అవుతుందని ప్రభుత్వం లెక్క తేల్చింది. కనీసం వీరికైనా రబీలో సాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య అందరికి ఆదర్శం

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

పరీక్షలో పాసై మద్నూర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ అయిన అయిల్వార్ సౌజన్య రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఈ రోజు మంత్రుల నివాస సముదాయంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు తో కలిసి కామారెడ్డి జిల్లా, మద్నూర్ మార్కెట్ ఛైర్మన్ ఎన్నికైన సందర్భంగా.. మంత్రిని కలిసి ఆశీర్వాదం తీసుకున్న అయిల్వార్ సౌజన్యను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అభినందించారు. రాజకీయాల్లో ఎక్కడో ఒకచోట మార్పు మొదలు కావాలని.. అది సౌజన్య నుంచే మొదలైందని.. అందరు ఈ విధానాన్ని పాటిస్తే ప్రజలకు జవాబుదారిగా ఉండొచ్చని ఆయన అన్నారు. సాధారణంగా రాష్ట్రంలో ఏ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎన్నిక అయినా.. స్థానిక ఎమ్మెల్యేనో, మంత్రో సిఫారసు చేస్తారని.. కానీ, పరీక్షలు నిర్వహించి ప్రతిభ కలిగినవాళ్లు, చదువుకున్నవాళ్లు ఛైర్మన్ కావాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మంచి ప్రయత్నం చేశారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అభినందించారు. మూడు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముగ్గురు సీనియర్ లీడర్లతో కలిపి మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎన్నికకు కమిటీ వేసి, ప్రశ్నపత్రం రూపొందించి.. అందులో ఎక్కువ మార్కులు వచ్చిన టాపర్ ని ఛైర్మన్ చేయడం సహసోపేతమైన నిర్ణయమని, ఇది సమకాలిన రాజకీయాల్లో ఒక నూతన ఒరవడికి నాంది పలుకుతుందని ఆయన ఆశాభావంవ్యక్తం చేశారు. ప్రతీ ఎమ్మెల్యే ఇదే విధంగా ప్రయత్నిస్తే.. రైతులకు మరింత మెరుగైన సేవలు అందే అవకాశం ఉందని మంత్రి స్పష్టం చేశారు. అంతేకాదు, గ్రామంలో, పంచాయితీ నిధులు దుర్వినియోగం కాకుండా గ్రామంలో నలుగురు వాలంటీర్లతో ఒక పర్యవేక్షక కమిటీని ఏర్పాటు చేసి అభివృద్ధి నిధులు పక్కదారి పట్టకుండా మంచి ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కొనియాడారు. రాజకీయాల్లో పారదర్శకత, జవాబుదారితనం లేకపోవడంతో దేశం వెనకబాటుకు గురవుతుందని, విద్య పెరిగిన ఈ రోజుల్లో ఇటువంటి ప్రయత్నాలు కారు చీకటిలో వెలుగుదివ్వెలుగా సమాజానికి మంచి సందేశం ఇస్తాయని ఆయన ప్రశంసించారు. డబ్బు ప్రమేయం పెరిగిపోయిందని రాజకీయాలకు దూరంగా ఉంటున్న యువతకు రాజకీయాల పట్ల ఒక నమ్మకాన్ని కలిగిస్తాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంతోషంవ్యక్తం చేశారు.

## వణుకుతున్న హైదరాబాద్



**హైదరాబాద్ :** తెలంగాణలో రాత్రిపూట ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. దీంతో 3 రోజులుగా చలి తీవ్రత పెరిగిపోయింది. ముఖ్యంగా హైదరాబాద్ నగరం చలికి వణికిపోతోంది. ఉత్తర, దక్షిణ భాగ్యానగరంలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. తెలంగాణలో ఉష్ణోగ్రతలు పడిపోయి.. చలి తీవ్రత పెరిగింది. 3 రోజులుగా తెలంగాణలో ఇదే పరిస్థితి ఉంది. ఇటు హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాజేంద్రనగర్‌లో 12.4, బీహెచ్‌ఈఎల్‌లో 12.8 ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇబ్రహీంపట్నం శివార్లలో 11.4 నమోదైంది. ఉత్తర, దక్షిణ హైదరాబాద్ ఏరియాల్లో 13 నుంచి 15 డిగ్రీలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.ఇక కోర్ హైదరాబాద్ సిటీలో పరిస్థితి కాస్త మెరుగ్గా ఉంది. ఆయా ప్రాంతాల్లో 17 నుంచి 19 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మరో 8 రోజులు వాతావరణం ఇలానే ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నగర శివారు ప్రాంతాల్లో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అటు తెలంగాణ వ్యాప్తంగా చలి తీవ్రత పెరిగింది. రాత్రి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రత నమోదైంది. రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్ జిల్లాల్లోని చాలాచోట్ల 10 నుంచి 12 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.చలి తీవ్రత రోజురోజుకూ పెరుగుతుందని.. చిన్న పిల్లలు, వృద్ధులను జాగ్రత్తగా చూసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చలి నుండి పిల్లలను రక్షించడానికి పిల్లలను వెచ్చని దుస్తులు వేయాలని.. వీలైతే లూజ్ ఉన్న దుస్తులు పైనుంచి మరొకటి వేయాలని వైద్యులు సూచిస్తు?నారు. చిన్న పిల్లలకు జలుబు కాకుండా చూసుకోవాలని.. చలికాలంలో జలుబు అయితే తగ్గడం కష్టంగా ఉంటుందని చెబుతున్నారు. నవజాత శిశువు విశ్రాంతి తీసుకునేలా, శ్వాస సమస్యలు లేకుండా చూసుకోవాలని స్పష్టం చేస్తున్నారు.చలికాలంలో వృద్ధులు తమ ఆరోగ్యంపై మరింత దృష్టి సారించాలని వైద్యులు చెబుతున్నారు. జలుబు, దగ్గు, ఆస్తమా వంటి వ్యాధుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే.. ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్లు, హృద్రోగ సమస్యలు, ఇతరత్రా రోగాలకు గురయ్యే ప్రమాదముందని హెచ్చరిస్తున్నారు. చల్లటి వాతావరణంలో కీళ్లనొప్పులు పెరుగుతాయని.. చలిలో వైరల్ ఫ్లూ ఎక్కువగా వ్యాప్తి చెందుతుందని చెబుతున్నారు.చలికాలంలో వేడినీళ్లు తాగాలని వైద్యులు సూచిస్తున్నారు. ఆవిరి పడుతూ శ్వాసనాళాలను శుభ్రం చేసుకోవాలంటున్నారు. పాలు, పప్పులు, కూరగాయలు వంటి పోషకాలు, విటమిన్- సి కలిగిన పండ్లు తీసుకోవాలంటున్నారు. వృద్ధులు ఎక్కువగా విశ్రాంతి తీసుకుంటూ.. తగినంత నిద్రపోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. తేలికపాటి నడక, వ్యాయామం ఎంతో ఉపయోగపడుతుందని చెబుతున్నారు.

## కాళేశ్వరం విచారణకు కేసీఆర్ రావాల్సిందేనా

-మొదటిపేజీ తరువాయి

5 వరకు ఇక్కడే ఉండి పలువురిని విచారించాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో పీసీ ఘోష్ కమిషన్..మాజీ సీఎం కేసీఆర్‌ను విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.మాజీ సీఎం కేసీఆర్‌తో పాటు అప్పుడు ఇరిగేషన్ మినిస్టర్‌గా పనిచేసిన హరీశ్ రావును కూడా విచారణకు పిలుస్తారని టాక్ వినిపిస్తోంది. అయితే ఈ కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరవుతారా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. విద్యుత్ కొనుగోళ్ల ఇష్యూలోనే కేసీఆర్‌ను ఇరికించే ప్రయత్నం జరిగింది. అప్పుడు విద్యుత్ కమిషన్ నోటీసులు ఇస్తే మాజీ సీఎం విచారణకు హాజరుకాలేదు. అంతేకాదు జస్టిస్‌నరసింహారెడ్డి కమిషన్‌కు విచారణార్హత లేదంటూ లేఖ రాశారు.న్యాయసూత్రాలకు విరుద్ధంగా కమిషన్‌ఏర్పాటైందని..అలాంటి కమిషన్‌ఏర్పాటును రద్దు చేయాలని డిమాండ్ చేశారు కేసీఆర్. దాంతో ఏకంగా విచారణ కమిషన్ చైర్మన్ నే మార్చాల్సి వచ్చింది సర్కార్ కు. మరి ఇప్పుడు కాళేశ్వరం విషయంలో కేసీఆర్ ఎలా స్పందిస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఒకవేళ పీసీ ఘోష్ కమిషన్ కేసీఆర్‌ను విచారణ పిలిస్తే వెళ్తారా.? కేసీఆర్ విచారణకు హాజరుకాకపోతే కమిషన్ ఎలా ముందుకు వెళ్తుందనేది ఉత్కంఠ రేపుతోంది.కాళేశ్వరం విచారణ కమిషన్ నుంచి..ఈ నెలాఖరున కేసీఆర్‌కు పిలుపు రాబోతుందన్న ప్రచారం జరుగుతోంది. కేసీఆర్ విచారణకు వెళ్లకపోతే అరెస్ట్ చేస్తారన్న ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. అయితే కాంగ్రెస్ అంత డేర్ చేస్తుందా అనేది చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తామని హంగామా చేసిన కాంగ్రెస్‌ఇప్పుటికే డైలమాలో పడింది. లగచర్ల ఘటనలో కేటీఆర్ అరెస్ట్‌పై బ్యాక్ స్టెప్ వేసినా కాంగ్రెస్ పెద్దలు..ఫార్ములా ఈ రేస్ కేసులో గవర్నర్ అనుమతి రాగానే ఆయన్ను జైలుకు పంపుతామంటున్నారు. ఇంతలోనే కాళేశ్వరం విషయంలో కేసీఆర్ కార్నర్ చేసే ప్రయత్నం జరుగుతోందిఅయితే విచారణకు కేసీఆర్‌హాజరవుతారా? లేక జస్టిస్‌ఎల్.నర్సింహారెడ్డి కమిషన్‌కు లేఖ రాసినట్లుగా..జస్టిస్‌పీసీ ఘోష్‌కు లేఖ రాసి దూరంగా ఉంటారా? అన్న చర్చ సాగుతోంది.

## సంపాదకీయం

# బాలల హక్కులు ప్రభుత్వాల బాధ్యత

నవంబర్ 14 బాలల దినోత్సవం ప్రతి యేటా మొక్కుబడిగానే జరుపుకుంటున్నాం. ఇరవయ్యవ తేదీన ప్రపంచ బాలల హక్కుల పరిరక్షణ దినం ఒకటి ఉందన్న స్పృహ కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో లేదు. వారి హక్కులు, వారి చదువు, వారి భవిష్యత్తు పట్ల తల్లిదండ్రులతో పాటు సమాజానికి ఒక మంచి ప్రేరణనివ్వాల్సిన దినోత్సవాన్ని గుర్తించడంలోనే మన పాలకులు విఫలమయ్యారు. ఇది నిజంగా చిన్నారుల భవిష్యత్తు పట్ల నిర్లక్ష్యాన్ని తెలియజేస్తున్నది. ఎందుకంటే పిల్లలు పుష్పాల్లా వికసించాలే గాని వారిని మొగ్గలోనే చిదిమేస్తే ఈ దేశ భవిష్యత్తు ఏం కావాలి? ఇప్పటికే చాలా నష్టం జరిగింది, జరిగిపోతూ వుంది. స్వాతంత్ర్యం వచ్చాక పదేళ్ల లోనే సంపూర్ణ అక్షరాస్యత సాధించాలని నిర్దేశించుకున్నాం. దశాబ్దాలు దాటిపోతున్నా లక్ష్య సాధనకు దూరంగానే ఉన్నాం. ఇప్పటికీ సుమారు ఎనిమిది కోట్ల మంది పిల్లలు బడికి దూరంగా ఉన్నారంటే మనమెక్కడున్నాం అనేది విశ్లేషించుకోవాలి? కానీ, అది జరుగుతున్నదా? ఆధునిక ప్రజాస్వామిక పరమైన రక్షణలు కల్పించాయి. వ్యక్తి పరిపూర్ణ అభివృద్ధికి, స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలకు ప్రాథమిక హక్కులు పెట్టని కోట. భారత ప్రజాస్వామ్యానికి ఇవి పునాది రాళ్లు. జీవి పుట్టుకతో వచ్చిన హక్కులు అత్యంత సహజ సిద్ధమైనవి. స్పృహ పెరుగుతూ వచ్చిన క్రమంలో 1959లో ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల ప్రకటన చేసింది. ఈ ప్రకటన బాలల హక్కులకు 'మాగ్నా కార్టా'గా చెప్పవచ్చు. దీని సారాంశం-బాలలు జాతి, లింగ, రంగు, భాష, మతం, జాతి తేడా లేకుండా అన్ని హక్కులకు అర్హులు. స్వేచ్ఛగా, గౌరవంగా, ఆరోగ్యంగా, శారీరకంగా, మానసికంగా, నైతికంగా ఎదగాలి. అందుకు సంపూర్ణ అవకాశాలు కల్పించబడాలి. సరైన పోషక ఆహారం, గృహ వసతి, వైద్య సేవలు పొందే హక్కు వుంది. పిన్న వయస్సులో ఎంతో అవసరమైతే తప్ప తల్లి నుండి వేరు చేయరాదు. పేద పిల్లలకు ప్రభుత్వం చేయూతనివ్వాలి. వారు ఉచిత, నిర్బంధ, విద్య పొందటానికి అర్హులు. సమాజానికి ఉపయోగపడే పౌరులు అవటానికి ఆస్కారమిచ్చే విద్యను, జ్ఞానాన్ని ప్రభుత్వమందించాలి. ఆటలు, వినోదం పొందటానికి పూర్తి అవకాశాలు పిల్లలు పొందాలి. ఈ హక్కును పొందటానికి సమాజం, ప్రభుత్వం చొరవ చూపాలి. అన్ని రకాల నిర్లక్ష్యం క్రూరత్వం, దోపిడీల నుండి బాలలకు రక్షణ లభించాలి. ఏ రకమైన అక్రమ రవాణాకు వారు గురికాకూడదు-అని ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. అయినా అనేక దేశాల్లో ఈ ప్రకటనలోని అనేక అంశాలు అమలుకు నోచుకోలేదు. ఇరవయ్యవ శతాబ్దంలో మానవ హక్కుల చట్టబద్ధత ప్రస్తావనలో బాలల హక్కులకు ప్రత్యేక స్థానం కల్పించేందుకు ఐక్యరాజ్యసమితిలో ప్రత్యేక చర్చ జరిగింది. 1989 నవంబర్ 20న ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల ఒడంబడికలో 180 దేశాలు సంతకాలు చేశాయి. ఈ అనేక ప్రయత్నాల మూలంగా ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ 1989 నవంబర్ 20న బాలల హక్కుల ఒప్పందాన్ని ఆమోదించింది. నాటి నుండి నవంబర్ ఇరవయ్యవ తేదీని 'బాలల హక్కుల పరిరక్షణ దినం'గా గుర్తించారు. భారత ప్రభుత్వం 1992 డిసెంబర్ 11న సంతకం చేసి బాలల హక్కుల ప్రకటన జారీ చేసింది. భారత రాజ్యాంగం బాలల హక్కులకు హామీ ఇచ్చింది. కానీ ఆచరణలో అవి అమలుకు నోచుకోలేదు. 1992లో మోహిని జైన్ ఉన్నికృష్ణన్ కేసులో విద్యను ప్రాథమిక హక్కుగా సుప్రీంకోర్టు గుర్తించింది. అప్పుడు కేంద్రం విద్యను ప్రాథమిక హక్కుగా చేస్తూ 2002లో 86వ రాజ్యాంగ సవరణ ద్వారా 'విద్యాహక్కు బిల్లు 2005'ను ఆమోదించింది. అయితే 6-14 సంవత్సరాల పిల్లలకు మాత్రమే విద్యాహక్కు పరిమితం చేస్తే సరిపోదు. రాజ్యాంగంలో 4వ భాగంలో 45వ అధికరణ ప్రకారం పూర్వ ప్రాథమిక విద్యను కూడా హక్కుగా చేయాలి. ఈ బిల్లు రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలలోని 'ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య'ను ప్రాథమిక హక్కుగా మార్చింది. అందుకోసం రాజ్యాంగంలోని 21వ అధికరణ అయిన జీవించే హక్కును 21-ఏ ని చేర్చి 'జ్ఞానంతో జీవించాలి' అనే అర్థాన్ని ఇచ్చింది. ఈ చట్టం 2010 ఏప్రిల్ 1న అమల్లోకి వచ్చింది. ఇందులో పాఠశాల విద్యకు దూరంగా ఉన్న ఏడు కోట్ల మంది పిల్లలను బడి బాట పట్టించాలని, వారికి మంచి ప్రమాణాలతో కూడిన ఉచిత నిర్బంధ విద్యను అందించాలని పేర్కొంది. పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, ప్రయివేటు విద్యాసంస్థలలో 25 శాతం సీట్లను పేద విద్యార్థులకు కేటాయించాలని సూచించింది. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ కలిసి 55:45 నిష్పత్తిలో వచ్చే ఐదేళ్లలో ఈ లక్ష్య సాధనకు రూ.1,71,000 కోట్లు వెచ్చించాల్సి వుందని లెక్క చెప్పింది. కానీ, వసతులు లేని పాఠశాలలు, అందుబాటులో లేని పాఠ్యపుస్తకాలు, ఉపాధ్యాయులు లేని తరగతి గదులు ఎప్పటిలాగే షరామామూలే. పాఠశాలల్లో కనీస వసతులైన మంచినీరు, మరుగుదొడ్లు కానరావు. క్రీడాస్థలాలు లేనే లేవు. అసలు పాఠాలు చెప్పటానికి తగినంతగా ఉపాధ్యాయులే లేరు. పైగా ఉపాధ్యాయులపై, పాఠశాల నిధులపై అజమాయిషీని పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీలకు అప్పజెప్పింది. పేద వర్గాల పిల్లలకు 25 శాతం సీట్ల కేటాయింపును వ్యతిరేకిస్తూ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు సుప్రీంకోర్టును ఆశ్రయించగా%ొ%ఈ కేటాయింపును సమర్థిస్తూ ధర్మాసనం 2012 ఏప్రిల్‌లో తీర్పు చెప్పింది. ఈ చట్టం అమల్లోకి వచ్చి ఏళ్లు గడుస్తున్నా పాఠశాల విద్యాహక్కులో పొందుపరచిన వివిధ అంశాలు ఆచరణకు నోచుకోలేదు. పైగా ప్రైవేటు రంగంలోని విద్యాసంస్థలు, విద్యార్థులను, వారి తల్లిదండ్రులను దోచు కుంటున్నాయి. ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా పెద్ద మొత్తంలో ఫీజులతో పాటు, స్కూల్ వద్దే యూనిఫాంలు, పుస్తకాలు, డైరీ, బెల్ట్ కొనుగోలు చేయాలని ఒత్తిడి తీసుకువచ్చి తల్లిదండ్రుల వద్ద నుండి పెద్ద మొత్తంలో డబ్బులను గుంజుతున్నాయి. విద్యార్థులను ఉదయం నుంచి సాయంత్రం వరకు పది గంటలకు పైగా తరగతి గదులలో బంధించి బట్టీ విధానాలతో బలవంతంగా బోధించటం వలన సృజనాత్మకత, జ్ఞానం, చైతన్యం, సమాజం పట్ల బాధ్యత లోపించి పిల్లలు యాంత్రికంగా తయారవుతున్నారు. ఈ ఒత్తిడి నుండి, ఈ హక్కుల ఉల్లంఘన నుంచి బాలలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. సృజనాత్మకత, నైపుణ్యం, విజ్ఞానం, పరిజ్ఞానం, పరిశోధన ప్రజా అవసరాలకు అనుగుణంగా విద్య విధానం ఉండాలి. భారమైన విద్యాబోధన కాకుండా%ొ%విద్యార్థి స్వేచ్ఛగా జ్ఞానం సముపార్జించుకునేలా శాస్త్రీయ విద్యావిధానం ప్రవేశపెట్టాలి. అది కూడా వారి మాతృభాషలలో జరగాలి. ప్రజలందరికి పేద, ధనిక తేడా లేకుండా ఒకే రకమైన విద్యా వ్యవస్థను, సూచించిన డాఎవ డి.ఎస్.కొఠారి (కొఠారి కమిషన్ 1964-66 సిఫార్సులు) కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టాలి. అప్పుడే నిజమైన దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో నిర్మించబడుతుంది.

# పరిశోధనలో సివి రామన్ ఘనత

విజ్ఞాన ఆవిష్కరణల్లో భారతీయులకు నోబెల్ రావడం గగన సదృశం. సర్ సివి రామన్ ఆ ఘనత సాధించారు. అంతేకాదు, విజ్ఞాన శాస్త్రంలో ఆఘనత సాధించిన ఏకైక ఆసియా వాసిగానూ ఖ్యాతి గడించారు. సైన్సులో ఎవరూ చేయలేని సాహసాలను అత్యంత సునాయాసంగా చేసి చూపించి, విశ్వ వినువీధిలో భారత కీర్తి పతాకాన్ని రెపరెప లాడించిన మహా జ్ఞాని చంద్రశేఖర్ వెంకటరామన్ (సి వి రామన్). వైజ్ఞానిక రంగంలో ప్రపంచ దేశాలను తలదన్నేలా భారత్ ను శక్తివంతంగా చూపి, అబ్బుర పరిచే ప్రయోగాలకు నిలువెత్తు వేదికలా నిలిచారు సర్ సివి రామన్. వైజ్ఞానిక రంగంలో తొలి నోబెల్ అందుకున్న విజ్ఞాన ఖని. ఒక్క మాటలో చెప్పాలంటే వైజ్ఞానిక శాస్త్రానికే వైద్యుడిలా మారిన మహోన్నతుడు. ఆధునిక భారత విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధనా ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింప జేసిన వ్యక్తిల్లో సర్ సీవీ రామన్ మొదటివారు. సీవీ రామన్ నవంబర్ 7, 1888 తమిళనాడులోని తిరుచురాపల్లిలో జన్మించారు. తండ్రి చంద్రశేఖర్ అయ్యర్, తల్లి పార్వతి అమ్మాళ్. తండ్రి విశాఖపట్నంలోని ఏవీఎన్ కళాశాలలో లెక్చరర్ గా పని చేయడం వల్ల రామన్ బాల్యం, విద్యాభ్యాసం అక్కడే జరిగింది. అనంతరం మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీలో చేరి 19 ఏళ్లకు ఫిజిక్స్ లో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేశారు. ఆ తర్వాత తల్లిదండ్రుల కోరిక మేరకు ఐసిఎస్ పాసై కలకత్తా ప్రభుత్వ ఆర్థిక శాఖలో డిప్యూటీ అకౌంటెంట్ జనరల్గా చేరారు. ఆ సమయం లోనే పరిశోధనలపై ఆసక్తి పెంచుకున్నారు. పరిశోధనల కోసం భారతీయులు విదేశాలకు వెళ్లడమేమిటి?. విదేశీయులే... పరిశోధనల కోసం ఇక్కడకు రావాలని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి రామన్. రామన్ ముందు వరకూ సైన్స్ లో నోబెల్ బహుమతులు పాశ్చాత్యులకే దక్కేవి. కానీ, రామన్ అచ్చమైన భారతీయునిగా ఈ గడ్డ పైనే చదువుకొని, తలమానికమైన పరిశోధన జరిపి సైన్సులో దేశ శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పి భారత్ కు నోబెల్ సాధించి పెట్టారు. "నా మతం సైన్సు.. దానినే జీవితాంతం ఆరాధిస్తా..' అని చెప్పి తుదిశ్వాస వరకూ శాస్త్రాన్వేషణ లోనే గడిపిన దార్శనికుడు. "విజ్ఞాన శాస్త్ర సారాంశం ప్రయోగ శాలల పరికరాలతో వికసించదు. నిరంతర పరిశోధన, స్వతంత్రంగా ఆలోచించే ప్రవృత్తి ఇవే విజ్ఞాన శాస్త్ర సాగరాన్ని మథించి వేస్తాయి" అంటూ ఆయన చేసిన ప్రసంగం నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తోంది. ఉదయాకాశంలోని వెలుగుల్లో చెట్లు ఎంత అందంగా కనబడతాయో మీరు ఎప్పుడైనా గమనించారా? నాకు వీటిని చూస్తూ ఉంటే స్ఫటిక నిర్మాణం గురించిన ఆలోచనలు వస్తుంటాయి. అందుకే "విజ్ఞానం అత్యుత్తమైన సృజనాత్మక కళారూపం అని రామన్ ఎప్పుడూ చెబుతుండే వారు. మెర్క్యూరీ ల్యాంప్ నుండి ఏకవర్ణ కాంతి తరంగాలను ఒక



పారదర్శక యానకం గుండా ప్రసరింపజేస్తే, యానక ధర్మాలపై ఆధారపడి ఆ కాంతిలో కొంత భాగం వివర్తనం చెంది, తక్కువ తరంగ దైర్ఘ్యం గల కాంతిగా బహిర్గత మౌతుంది. సముద్ర జలంపై ఇదే ప్రక్రియతో నీలి రంగు కాంతి బహిర్గత మవుతుంది. దీనినే 'రామన్ ఫలితం' (రామన్ ఎఫెక్ట్) అంటారు. రామన్ జీవితంలో మరో మైలురాయి రామన్ ఎఫెక్ట్ సిద్ధాంతం. వస్తువు మీద కాంతి కిరణం పడితే అది పరివర్తనం చెందుతుందని, దాని వల్లనే అది తన గమనాన్ని మార్చుకుంటుందని తన సిద్ధాంతాల ద్వారా రుజువు చేశారు. రామన్. అప్పటికున్న అరకొర సదుపాయాలతోనే మన దేశ విజ్ఞాన కిరణాలను నలుదిశలా ప్రసరింప జేశారు. సూర్యుని నుంచి వెలువడే తెలుపు వర్ణపు కాంతి వాయువులోని అణువులపై పడి, వాటి ప్రయాణ దిశను మార్చు కుంటాయని తన పరిశోధనల ద్వారా తెలుసుకున్న సి.వి. రామన్ ఓ సిద్ధాంతాన్ని సూత్రీకరించాడు. వస్తువు మీద కాంతి కిరణం పడితే అది పరివర్తనం చెందుతుందని 1928 సంవత్సరం, ఫిబ్రవరి 28న రామన్ మొట్ట మొదటిసారి ప్రకటించారు. పారదర్శకంగా ఉన్న ఘన లేదా ద్రవ లేదా వాయు మాధ్యమం గుండా కాంతిని ప్రసరింప చేసినప్పుడు అది తన స్వభావాన్ని మార్చు కుంటుంది. ఈ విషయాన్ని 1928 మార్చి 16 న బెంగుళూరులో జరిగిన శాస్త్రజ్ఞుల సదస్సులో చూపించాడు. అతను అనుకున్నట్లే 1928 ఫిబ్రవరి 28 న "రామన్ ఎఫెక్టు" ఆవిష్కరించడం జరిగింది. ఈ పరిశోధనను అభినందిస్తూ బ్రిటీష్ ప్రభుత్వం 1929 లో "నైట్ హుడ్" బిరుదుతో సత్కరించింది. ఈ రామన్ ఎఫెక్టు అసామాన్య మనదని, అందులో 200 రూపాయలు కూడా ధర చేయని పరికరాలతో ఆ విషయ నిరూపణ జరగడం అద్భుతమైనదని ప్రపంచ శాస్త్రజ్ఞులంతా రామన్ ను అభినందించారు. అఖండ ప్రజ్ఞాశాలిగా గుర్తింపు పొందిన రామన్ కు ఎన్నో గౌరవ డాక్టరేట్లు లభించాయి. 1924 లో ఇంగ్లండ్ "రాయల్ సొసైటీ" సభ్యుడయ్యాడు. 1928 లో రామన్ కు "సర్" బిరుదు దక్కింది. 1947 లో ప్రతిష్టాత్మకమైన "ఫ్రాంక్లిన్ మెడల్" లభించింది. తన అనన్య సామాన్య పరిశోధనా సామర్థ్యంతో ఫిజిక్స్ రంగంలో రామన్ ఎఫెక్ట్ కనుగొని చరిత్ర సృష్టించిన ఫిబ్రవరి 28 నే జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపు కొంటున్నాం. 1987 ఫిబ్రవరి నుండి ప్రతీ సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవంగా భారత ప్రభుత్వం అధికారకంగా జరుపుతోంది. రామన్ నూటికి నూరుపాళ్ళూ భారతీయునిగా ఈ గడ్డపైనే చదువుకొని, పరిశోధనలు జరిపి సైన్సులో శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పి భారత్ కు నోబెల్ సాధించి పెట్టారాయన. 1913 లో సాహిత్యంలో మనదేశం నుండి నోబెల్ బహుమతి పొందిన విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ అనంతరం సైన్స్ రంగంలో విజయ ఢంకా మ్రోగించిన అఖండ ప్రజ్ఞాశాలి రామన్ ఒక్కరే కావడం దేశానికి గర్వకారణం. రామన్ పరిశోధనలు సైన్స్ లో, పారిశ్రామిక రంగం లోనూ క్రొత్తపుంతలు త్రొక్కడానికి దారితీసింది. శాస్త్ర రంగంలో రామన్ స్పెక్ట్రో స్కోపీ ఆవిర్భావానికి "భారతరత్న", 1957 లో "లెనిన్ శాంతి బహుమతి" లభించాయి. కాంతి ప్రసరణ పై జరిపిన పరిశోధనలకు "నోబెల్ బహుమతి" లభించింది. స్వాతంత్ర్యం రాగానే రామన్ కు మొట్టమొదటి నేషనల్ ప్రొఫెసర్ గా ప్రభుత్వం నియమించి గౌరవించింది. 1948 లో బెంగళూరు లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ గా రిటైరయ్యారు. దృష్టి, కాంతి, ధ్వని, వర్ణాలు, ద్రవాల తలతన్యత, ఖనిజాలు, డైమండ్, క్రిస్టల్ తదితర అంశాలపై పరిశోధనలు జరిపిన సి.వి. రామన్ సుమారు 465 పరిశోధన పత్రాలను వెలువరించారు. వాటిని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సెన్స్ బెంగుళూరు వారు సేకరించి భద్రపరిచారు. 1949 లో బెంగుళూ రులో రామన్ రీసెర్చి ఇన్స్టిట్యూట్ స్థాపించి, 1970 నవంబరు 27 న ఆయన మరణించే వరకూ, ఆ సంస్థలో పరిశోధనలు జరిపి, మన దేశంలో సైన్స్ అభివృద్ధికి మార్గదర్శకు లయ్యారు. 1971 నవంబర్ 21 న సీ.వీ. రామన్ పోస్టేజి స్టాంపును భారత ప్రభుత్వం వెలువరించి ఆ మహా శాస్త్రజ్ఞుడిని గౌరవించింది.

## మానవ జీవన విధానంపై

# టెలివిజన్ ప్రభావం

1996 నవంబర్ 21, 22 తేదీలలో ఐక్యరాజ్య సమితి మొదటి ప్రపంచ టెలివిజన్ ఫోరమ్‌ను నిర్వహించింది, దీనిలో ప్రముఖ మీడియా ప్రముఖులు ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో సమావేశమై నేటి మారుతున్న ప్రపంచంలో టెలివిజన్ గురించి పెరుగుతున్న ప్రాముఖ్యతను చర్చించారు. అందుకే నవంబర్ 21ని ప్రపంచ టెలివిజన్ దినోత్సవంగా ప్రకటించాలని మహాసభ నిర్ణయించింది. అప్పటి నుండి నవంబర్ 21 న ప్రపంచ టెలివిజన్ దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపు కుంటారు. టీవీ అద్భుతమైన ఆవిష్కరణలలో ఒకటి. మానవ జీవన విధానం పై ప్రభావాన్ని సృష్టించిన ఏకైక ఎలక్ట్రానిక్ మీడియా ఇది. టెలివిజన్"' (దూర దర్శన్) అనునది సుదూర ప్రాంతాలకు ఒక మాధ్యమం ద్వారా చలన చిత్రాలను, ధ్వనిని ఒకేసారి గ్రహించగలిగే సాధనం. దీనిద్వారా దృశ్య, ధ్వని సమాచారాన్ని ఒకేసారి గ్రహించవచ్చు. ఇది నలుపు-తెలుపు, రంగుల్లో చిత్రాలను చూపించే సాధనం. టెలివిజన్ అనే పదమునకు మూలం లాటిన్, గ్రీకు పదాలు. "దూర దృష్టి" అనే అర్థం వచ్చే గ్రీకు పదం. టెలి అనగా దూరం, లాటిన్ పదం విజియో అనగా దృష్టి అని అర్థము. విద్యుత్ సహాయంతో వార్తల్ని పంపే టెలిగ్రాఫ్ కనుక్కోబడిన రోజుల్లోనే బొమ్మల్ని కూడా ఇలా పంపడానికి వీలవుతుందా అని అలెగ్జాండర్ బెయిన్ అనే స్కాట్?లాండ్ మనో వైజ్ఞానిక శాస్త్రజ్ఞుడు ప్రయత్నిం చాడు. దీనికోసం 1842 లో ఇతడు రూపొందించిన చిన్ని యంత్రాన్ని బేక్?వెన్ అయిదేళ్ళ తరువాత మెరుగు పరచాడు. ఈ యంత్రంలో ప్రసారిణి, రిసీవర్ అనే రెండు స్థూపాలుంటాయి. దాదాపు అర్థ శతాబ్దం తరువాత ఆర్థర్ కార్న్ అనే జర్మన్ భౌతిక శాస్త్రజ్ఞుడు ఈ పద్ధతిని మెరుగు పరిచాడు. ప్రసారిణిలో సూదికి బదులు ఫోటో ఎలక్ట్రిక్ సెల్ ని ఉపయోగించాడు. ప్రసారం చేయాల్సిన బొమ్మ వివిధ భాగలపై క్రమంగా కాంతిని పడనించాడు. ఇలా చేయడాన్ని "స్కానింగ్" అంటారు. వివిధ భాగాల కాంతి తీవ్రతలకు అనుగుణంగా విద్యుత్ ప్రవాహంలో మార్పులు సంభవిస్తాయి. ఈ విద్యుత్తును రిసీవర్కి పంపిస్తారు. మారుతున్న విద్యుత్ కి అనుగుణంగా ఇక్కడ ఓ చిన్న దీపం వెలుగుతూ, దాని కాంతి తీవ్రతలో హెచ్చు తక్కువలు ఏర్పడతాయి. తిరుగుతున్న స్థూపం చుట్టూ అతికించ బడిన ఫొటోగ్రాఫీ కాగితంపై ఈ కాంతి పడినప్పుడు ప్రసారిణిలో వుండే బొమ్మలాంటి ప్రతిబింబం నిర్మించ బడుతుంది. ఇలాంటి పద్ధతి ఇప్పుడు కూడా వినియోగిస్తున్నారు. పోలీసు శాఖకీ, వార్తాపత్రికలకీ ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంది. వార్తలకు సంబధించిన ఫోటోలను వివిధ నగరాల నుండి వెలువడే పత్రికల్లో ఏక కాలంలో ముద్రించటానికి ఈ పద్ధతి బాగా ఉపకరిస్తుంది.



అమెరికా లోని కొన్ని పత్రికా సంస్థలు ఈ పద్ధతి ద్వారా మొత్తం వార్తా పత్రికలనే పేజీల వారీగా ప్రసారం చేయటం 1950 నుంచి వాడుకలో ఉంది. స్కానింగ్ విధానము దిశలో మొదటి ప్రయోగం 1883 లోనేజరిగింది. బెర్లిన్ విశ్వవిద్యాలయంలోని పోల్ నిప్ కో అనే విద్యార్థి కాస్త మొరటుగా ఉండే స్కానింగ్ సాధనాన్ని నిర్మించాడు. ముఖ్యంగా రెండు ఆవిష్కరణలు అతని ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేశాయి. మొదటికి టెలిఫోన్. సెలేనియం అనే లోహంపై సూర్యకాంతి పడి నప్పుడు దానిగుండా విద్యుచ్ఛక్తి మరింత సులువుగా ప్రవహిస్తుందనే విషయాన్ని కనుక్కోవడం రెండోది. దీని ఆధారంగానే ఫోటో ఎలక్ట్రిక్ సెల్ నిర్మించబడినది. సెలేనియం పై పడే కాంతి తీవ్రతలలో తేడాలను బట్టి విద్యుత్ ప్రవాహం మారుతుంది. గనుక ఒక దృశ్యాన్ని ఈ సిద్ధాంతం ఆధారంగా ప్రసారం చేయాలని నిప్ కో ప్రయత్నించాడు. దృశ్యాన్ని చిన్నచిన్న భాగాలుగా చేసి, వాటిని ఓ క్రమ పద్ధతిలో వేగంగా స్కాన్ చేయాలి. వాటి కాంతి తీవ్రతల తేడాను బట్టి ప్రవహించె విద్యుత్ పరిమాణంలో మార్పులు ఏర్పడతాయి. రిసీవర్ లో ఈ విద్యుత్తుని మళ్ళీ కాంతిగా మారిస్తే, తెరపై తొలిదృశ్యాన్ని నిర్మించవచ్చు. ఈ సిద్ధాంతం ఆధారంగా నిప్కో నిర్మించిన పరికరానికి విద్యుత్ దూరదర్శిని అని పేరు పెట్టారు. క్రూక్స్ అనే శాస్త్రజ్ఞుడు నిర్మించిన కాథోడ్ కిరణ నాళాన్ని స్ట్రాస్?బర్గ్ విశ్వ విద్యాలయంలో పనిచేస్తున్న ప్రొఫెసర్ బ్రాన్ మెరుగుపరిచాడు. కిరణ నాళంలో ఒక వైపున వుండే తెరని కొన్ని రసాయనిక పదార్థాలతో పూస్తే దానిపై ఎలక్ట్రాన్ లు పడినపుడు కాంతివంతమైన చుక్కలు ఏర్పడతాయని బ్రాన్ కనుగొన్నాడు. బ్రాన్ నాళం అనబడే ఈ పరికరం 1897 లో తయారైంది. ఈ సూత్రం ఆధారంగానే జూలియన్ ఎల్?స్టర్, హాన్స్ గైటర్ అనే ఇద్దరు జర్మన్ శాస్త్రజ్ఞులు సెలేనియం కంటే అతి వేగంగా, సమర్థవంతంగా పనిచేసే ఫోటో ఎలక్ట్రిక్ సెల్ ని నిర్మించారు. స్కాట్లండ్ కు చెందిన ఓ క్రైస్తవ మతాధికారి కొడుకు జాన్ లోగీ బెయిర్డ్ కొన్ని ఆకారాల్ని సుమారు మూడు మీటర్ల దూరందాకా ప్రసారం చేయడంలో కృతకృత్యులయ్యాడు. తరువాతి పరిశోధనల ఫలితంగా 1925 అక్టోబరు 2 వ తేదీన ఓ కంపెనీలో పనిచేసే అబ్బాయి ముఖాన్ని ప్రసారంచేయగా, ఈ చిత్రాన్ని పక్క గదిలోని రిసీవర్లో చూడటం జరిగింది. కొన్ని నెలల తర్వాత, అతడు తన పరికరాన్ని వైజ్ఞానిక సంఘ సభ్యులకూ, పత్రికా విలేఖరులకూ ప్రదర్శించాడు. అనేక విఘ్నాలు ఏర్పడినా పార్లమెంట్ వత్తిడి మూలంగా 1929 లో బి.బి.సి ప్రయోగాత్మకంగా టెలివిజన్ కార్యక్రమాల్ని ప్రసారం చేయటం మొదలుపెట్టింది. టెలివిజన్ ప్రసారాల్ని క్రమంగా ప్రసారం చేయడం లండన్ లో 1936 నవంబర్ 2 వ తేదీన ప్రారంభమైనది. ఒక వారం ప్రసారం బెయిర్డ్ పద్ధతిలో జరిగితే మరుసటి వారం జ్యోరికిన్ పద్ధతిలో జరిగుతుండేవి. రెండు పద్ధతుల్ని మార్చి మార్చి వాడాక జ్యోరికిన్ పద్ధతినే తుదకు ఎన్నుకున్నారు. ప్రపంచ యుద్ధ కాలంలో అమెరికాలో టెలివిజన్ కు అంకురార్పణ జరిగింది. యుద్ధం ముగిసిన తరువాత టెలివిజన్ రిసీవర్ ల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. 1960 నాటికి దేశంలో మూడింట రెండు వంతుల జనాభా టెలివిజన్ కార్యక్రమాల్ని తిలకించటానికి వీలైంది. విన్న విషయాల కంటే కళ్లకు కట్టినట్టు చూసిన కార్యక్రమాల ప్రభావం మూలాన రేడియో తెరమరుగై, టెలివిజన్ విశ్వరూపం ధరించి ప్రపంచ మంతటా వ్యాపించటం మొదలైంది. ఆధునిక ప్రజాస్వామ్యంలో ఇది కీలక సాధనం. సాంకేతిక ప్రగతి ఊహించలేని స్థాయికి ఎదిగింది. చేయిలో ఉంచుకోవటానికి వీలైన పరిమాణంలో టెలివిజన్ సెట్ ని 1952 లో తయారు చేశారు. మొదట నలుపు తెలుపు దూరదర్శినిలు మాత్రమే వచ్చాయి. కొంతకాలానికి రంగుల దూరదర్శిని వాడకంలోకి వచ్చింది. పెద్ద సాధారణ టీవీ నుండి స్మార్ట్, సొగసైన టీవీ వరకు టీవీ అసాధారణమైన వృద్ధిని సాధించింది. టీవీ సిగ్నల్స్ కూడా అనలాగ్ నుండి డిజిటల్ గా మార్చబడ్డాయి. ఈ రోజు (హై డెఫినిషన్) టీవీ, ఐపిటివి, మొబైల్ టివి మరియు 3 డి టివి ఉన్నాయి. ఈ రోజు టీవీ ప్రసారం, కమ్యూనికేషన్, కంప్యూటర్ల కలయికకు ఇది ఒక అద్భుతమైన ఉదాహరణ. భారత్‌లో టీవీ ప్రసారాలను 1972లో ఢిల్లీలో చిన్నగా భూస్థిత నెట్‌వర్క్ ను ప్రస్తుతం దూదదర్శన్ ప్రారంబించి, 1984 నాటికల్లా కలర్ ప్రసారాలను ప్రవేశ పెట్టారు. రామాయణం, మహా భారత్, భారత్ ఏక్ ఖోజ్, రజని వంటి గొప్ప సీరియళ్లను చూపారు. 1990 తరువాత అంతర్ జాతీయ చానల్స్ ఉపగ్రహ ప్రసారాలు ప్రారంబించినా1995 లో ప్రాంతీయ చానల్స్ రాకతో కేబుల్ టీ.వి వ్యవస్థ ప్రారంభమైయింది.

# లగచర్లకు బయలుదేరిన గిరిజన నాయకులు

## మాజీ జెడ్పీటీసీ దశరథ్ నాయక్





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి నియోజకవర్గం నుండి కడ్తాల్, ఆమనగల్, మాడుగుల, తలకొండపల్లి మండలాల నుండి మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో గిరిజన నాయకులు లగచర్లకు బయలుదేరారు. అల్లుడి స్వలాభం కోసం అమాయకపు గిరిజనుల నుండి భూములు లాక్కోవడానికి గిరిజనులపై అక్రమ కేసులు పెట్టి అనేక రకాల ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా రేవంత్ సర్కార్ మానుకొని గిరిజనుల పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే వెనక్కి తీసుకొని వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అన్యాయం జరుగుతున్న గిరిజనులకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మొన్న లగచర్లలో ఎస్టీ కమిషనర్ బృందం పర్యటిస్తే వారిని కల్వకుండా పోలీసులు అడ్డుకున్నారని, అన్యాయం పై ప్రశ్నిస్తే అమాయకపు గిరిజనులను ఎక్కడికక్కడ అరెస్టు చేసి అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. లగచర్లలో గిరిజనులపై జరుగుతున్న అన్యాయాన్ని రాష్ట్రస్థాయి గిరిజన మంత్రులు, నాయకులు, గిరిజన సంఘాలు స్పందించాలని కోరారు. రేవంత్ సర్కార్ గిరిజనులపై ఇదే రకమైన ధోరణి కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా రోజుకొక విధంగా నిరసనలు దీక్షలు చేపడతామని హెచ్చరించారు. లగచర్లలో గిరిజనులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకునేందుకు ఈరోజు వారిని కలవడానికి కడ్తాల్ నుండి గిరిజన నాయకులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మాడుగుల మాజీ ఎంపీపీ జైపాల్ నాయక్, ఆమనగల్ మాజీ జెడ్పిటిసి అనురాధ పత్య నాయక్, మాజీ ఎంపిటిసి నాగులు, మాజీ ఎంపిటిసి లచ్చిరా నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ సేవ్య నాయక్, మాజీ సర్పంచ్లు తులసి రామ్ నాయక్, లోకేష్ నాయక్, హరిచంద్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ రమణ, శారద పాండు, మాజీ డైరెక్టర్ రమేష్, మాజీ వార్డు సభ్యులు సౌజన్య రాజు నాయక్, శ్రీను నాయక్ అంజి నాయక్, మోతిలాల్ నాయక్, శ్రీను నాయక్, జగన్, సక్రు నాయక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడాది కావస్తున్నా ఇచ్చిన హామీలు అమలు కాలేదు

- ఆరుగ్యారెంటీల పేరుతో ప్రజలను ఆగం చేసిండ్లు
- పథకాల అమలులో మ్యానిఫెస్టో కమిటి చైర్మన్ విఫలం
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**అగ్నిధార న్యూస్ మంథని :** సంక్షేమ పథకాలు అమలు చేస్తామంటూ ఎన్నికల్లో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, పాలకులవి 420 మాటలేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ ప్రజావంచన దినోత్సవాల్లో బాగంగా పలిమెల మండలంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆనాడు ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామంటూ ఇంటింటికి తిరిగి సంతకాలు పెట్టి మరీ ప్రచారం చేశారని, అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని చెప్పి ప్రజలను ఆగం చేశారని ఆయన అన్నారు. వంద రోజులు పూర్తియిపోయి ఏడాది కావస్తున్నా ఆరు గ్యారెంటీలో ఒక్క మహిళల ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఏ ఒక్కటైనా పూర్తిస్థాయిలో అమలు చేశారా అని ఆయనప్రశ్నించారు. ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ అందులో ఏ ఒక్కటి అమలు చేయకుండా విజయోత్సవాలు జరుపుకోవడం ఏంటని ఆయన విమర్శించారు. ప్రజలు నమ్మి ఓట్లు వేసి అధికారం అప్పగిస్తే వాళ్లను దగా చేశారని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ మ్యానీఫెస్టో కమిటి చైర్మన్గా ఉన్న మంథని ఎమ్మెల్యే (ప్రస్తుత ఐటీ మంత్రి) పథకాల అమలులో విఫలం అయ్యారని, ఆనాడు కేవలం అధికారం, పదవుల కోసమే చూశారే తప్ప పేద ప్రజల సంక్షేమంపై ఆలోచన చేయడం లేదన్నారు. కాంగ్రెస్ అంటేనే మోసం అబద్దాలు అని, గృహజ్యోతి పేరు మీద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అని చెప్పి ప్రజలను మోసం చేశారు అని, మళ్లీ బిల్లు లు వస్తున్నాయని, కరెంటు సక్రమంగా ఉండడం లేదని ప్రజలు చెప్తున్నారని అన్నారు. సన్నరకం ధాన్యంకు బోనస్ అంటూ రైతును మభ్యపెడు తున్నారని, ఇప్పటి వరకు రైతురుణమాఫీ వంద శాతం చేయలేదన్నారు. తెలంగాణాలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామంటూ మహారాష్ట్రలో ప్రచారం చేస్తున్నారని, ఇక్కడి తరహాలోనే మహారాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు చూస్తున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పాలకులు ఇచ్చిన హామీలను మర్చి విజయోత్సవాలు జరుపుకోవాలని చూస్తున్నారని, అందుకు నిరసనగా కాంగ్రెస్ ప్రజావంచన దినోత్సవాలు జరుపుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి ప్రజలకు ఇచ్చిన హామీలను, ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# పెళ్లి వేడుకల్లో పాల్గొన్న మంత్రి సోదరుడు శీనుబాబు.



**అగ్నిధార న్యూస్ కమన్పుర్ :** కమాన్ పూర్ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుదిల్ల శీను బాబు కమాన్ పూర్ మండలంలోని పలు గ్రామాల్లో పెళ్లి వేడుకల్లో పాల్గొన్నారు. కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామంలో పిడుగు అఖిల సాయి గణేష్ కమాన్ పూర్ లోని కిష్టం పల్లిలో కడారి సత్తయ్య కుమార్తె వివాహానికి హాజరయ్యారు. అలాగే రొంపి కుంట కు చెందిన వివాహము సెంటినరీ కాలనీలో జరగగా కోల శ్రవణ్ గౌడ్ సుష్మ ల వివాహానికి హాజరయ్యారు. ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు, సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, తాజా మాజీ సర్పంచులు ఆకుల ఓదెలు, కటకం రవీందర్, తోగరి అన్నపూర్ణ అశోక్, నాయకులు బర్ల శ్రీనివాస్, రంగు సత్యం, కుక్క రవి కొలిపాక రాజన్న, పిడుగు శంకర్, వడ్లకొండ మల్లేష్, వడ్లకొండ శంకర్, రాజు రెబల్ , ఆరేళ్ల కిరణ్ గౌడ్, పెండ్యాల రాజు తదితరులు పాల్గొన్నారు,

# జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన నల్లవెల్లి ఆనంది.



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** . కమాన్ పూర్ మండల కేంద్రం కు చెందిన నల్లవెల్లి ఆనంది 400 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. బుధవారం రోజున హనుమకొండలోని జేఎన్ఎం స్టేడియం లో జరిగిన 68వ రాష్ట్రస్థాయి 16 సంవత్సరాల విభాగంలోని 400 మీటర్స్ లో బంగారు పతకం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన నల్లవెల్లి ఆనంది ఆదిలాబాద్ జిల్లా స్పోర్ట్స్ స్కూల్లో పదో తరగతి చదువుతున్న నల్లబెల్లి ఆనంది ఈ నెలలో లక్నోలో జరిగే ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొన నుంది. ఈ సందర్భంగా కోచ్ రమేష్ ఆమెను అభినందించారు.

# జి ఎం సెక్యూరిటీ కార్పొరేట్ లక్ష్మీనారాయణ మందమర్రి ఏరియా.. పర్యటన




**అగ్ని ధార న్యూస్. మందమర్రి. నవంబర్ 20.** బుధవారం రోజున, పర్యటనలో భాగంగా.. జీ.ఎం సెక్యూరిటీ కార్పొరేట్ లక్ష్మినారాయణ మందమర్రి ఏరియాను సందర్శించారు.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని జి.ఎం చాంబర్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జనరల్ మేనేజర్ జి.దేవేందర్ గారు పుష్పగుచ్చం అందజేసి,శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సింగరేణి ఆస్తులను రక్షించడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కే.కే గ్రూప్ ఏజెంట్ రాందాస్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, డి.వై.పి.ఎం ఎం.డి ఆసిఫ్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రవి, పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హెచ్ డి ఎఫ్ సి ఇన్సూరెన్స్

## 30 లక్షల ప్రమాద బీమా



**అగ్ని ధారా న్యూస్. మందమర్రి.నవంబర్ 20. :** మందమర్రి ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో.. సింగరేణి సంస్థ లో పనిచేస్తున్న మందమర్రి ఏరియా లోని, కాంట్రాక్టర్ లతో ఎస్ ఓ టు జి ఎం విజయ ప్రసాద్, సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పేరిట,హెచ్ డి ఎఫ్ సి బ్యాంకుతో.. 26.02.2024 న ఒప్పందం చేసుకుందని తెలిపారు. ప్రతి కార్మికుడు బ్యాంకులో జీరో అకౌంట్ ని తీసుకోవాలని పేర్కొన్నారు.కార్మికుడు విధుల్లో లేదా బయట చనిపోతే,కుటుంబానికి ఇన్సూరెన్స్ డబ్బులు రూ. 20 లక్షలు బీమా వస్తుందని అన్నారు. కార్మికుడు డెబిట్ కార్డును 6 మాసాలకు ఒకసారి, స్వైపింగ్ చేసి, ఉపయోగించినట్లయితే, ఆ కుటుంబాలకు అదనంగా రూపాయలు 10 లక్షలు. కార్మికుడి కుటుంబంలోని,పిల్లలు చదువుకున్నట్లయితే రూ. 4 లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు.సింగరేణిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కార్మికులు బ్యాంకులో ఖాతా నమోదు చేసుకోవాలని సూచించారు.ఖాతా తీసుకునేందుకు ఆధార్ కార్డు,పాన్ కార్డు, ఫోటో అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్,శాంతిఖ నీ ఏజెంట్ డీ జీ ఎం.ఖాదిర్ పాష,సివిల్ ఎస్ ఇ రాము , హెచ్ డి ఎఫ్ సి, మంచిర్యాల్ బ్యాంక్ మేనేజర్ ప్రభాకర్, అధికారులు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# ఒంటిపై కిరోసిన్ పోసుకొని చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

## కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణంలోనీ ఇంద్ర నగర్ కాలనీకి చెందిన బుడగ జంగాల చిత్తారి చంద్రయ్య తండ్రి రామచంద్రయ్య, వయసు 60 సంవత్సరాలు అనే వ్యక్తి ఆరు నెలల క్రితం తన భార్య రాములమ్మ అనారోగ్యంతో మరణించిన తర్వాత ఒంటరి జీవితం గడుపుతూ మనస్థాపనికి గురై ఇంట్లో ఎవరు లేని సమయంలో మధ్యాహ్నం 12 గం లకు ఒంటిపై కిరోసిన్ పోసుకొని ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. కొడుకు ఆంజనేయులు ఫిర్యాదు మేరకు ఎస్ఐ మాధవరెడ్డి కేసు నమోదు చేయడం జరిగింది.

# నియోజకవర్గ ప్రజలకు అండగా ఐక్యత ఫౌండేషన్

## ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి నియోజకవర్గంలో ఐక్యత ఫౌండేషన్ పేద ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని ఫౌండేషన్ చైర్మన్ సంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం లోని అన్ని మండల మరియు గ్రామాలలో, తండాల లో వాటర్ ప్లాంట్ , సీసీ రోడ్డు, ఇంటి నిర్మాణంతో,పాటు గ్రామీణ ప్రాంతాలలో పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం కాకుండా వారికి కోచింగ్ సెంటర్ లు వంటి ఎన్నో అభివృద్ధి సేవా కార్యక్రమాలు ఐక్యత ఫౌండేషన్ ద్వారా నిర్వహించడం జరిగింది అని ప్రజాసేవలో ఉన్నంత ఆనందం. మరెక్కడా ఉండదని, పేద ప్రజలకు సేవ చేయాలంటే రాజకీయ పదవులే కాకుండా మంచి మనస్సు, మానవత్వం ఉండాలని అన్నారు. రాజకీయాలకు సంబంధం లేకుండా నియోజకవర్గ ప్రజలకు తోచిన సహాయ సహకారాలు అందించేందుకు ఐక్యత ఫౌండేషన్ సిద్ధంగా ఉంటుంది అన్నారు.

# శ్రీశైల మల్లికార్జున స్వామి పుస్తకావిష్కరణ



## మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో బుధవారం మాజీ మున్సిపల్ చైర్మన్ రాచోటి శ్రీశైలం అధ్యక్షతన దామర్ల బాల సాయిలు తయారుచేసిన శ్రీశైల మల్లికార్జున స్వామి పుస్తకాన్ని చైర్మన్ ఎడ్మ సత్యం ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. 50 సంవత్సరాల పైగా ఉన్న వ్రాత ప్రతులను పుస్తక రూపంలోకి తీసుకురావడం అభినందనీయమని వారన్నారు. ప్రతి ఒక్కరు ప్రాచీన కళలను ఆదరించాలని వారు కోరారు. కార్యక్రమంలో చింతల వెంకటరెడ్డి, రాధాకృష్ణ, రఘురాములగౌడ్, వెంకటయ్య, శీనయ్య గౌడ్, రాంసింగ్, మురళి, శ్రీశైలం, కృష్ణయ్య, పడకంటి శివ,రమేష్, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామిని దర్శించుకున్న - మంత్రి శ్రీధర్ బాబు



- పూర్ణకుంభం తో స్వాగతం పలికిన అర్చకులు
- స్వామివారి అభిషేకం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి శ్రీధర్ బాబు

**అగ్నిధార న్యూస్ మంథని :** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారినీ బుధవారం దర్శించుకున్న ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు.నరసింహా స్వామిని దర్శించుకొని అభిషేక పూజల్లో పాల్గొన్నారు.ఆలయ అర్చకులు సంప్రదాయంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ప్రధానాలయ ముఖ మండపంలో వేద పండితులు మంత్రి శ్రీధర్ బాబు కి వేదాశీర్వచనం అందించారు.

## కేకే ఓ సి ని సందర్శించిన జిఎం



**అగ్ని ధారా న్యూస్. మందమర్రి.నవంబర్ 20. :** మందమర్రి ఏరియా జీ.ఎం జి.దేవేందర్ తో కలిసి డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ ) జి.వెంకటేశ్వర్ రెడ్డి ఏరియాలోని కేకే ఓసీపీ సందర్శించి పని ప్రదేశాలు పరిశీలించడంతో పాటు,ఉత్పత్తి, ఉత్పాదకత పై సమీక్షించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు సలహాలు,సూచనలు అందించారు. ప్రతి ఒక్కరు అంకిత భావంతో పనిచేసినప్పుడే నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడానికి మార్గం సులువుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కే.కే ఓ.సి ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య,కే.కే ఓ.సి గని మేనేజర్ రామరాజు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ బాలల దినోత్సవం



### చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/** గండీడ్బీ గండిడ్ మండల పరిధిలోని చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెడు వ్యసనాలపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. మత్తు పదార్థాలను వాటి అమ్మకం రవాణాపై ప్రత్యక్షంగాని, పరోక్షంగాని పంచుకోను. నా తోటి విద్యార్థులు ఆరోగ్య కరమైన జీవనం గడిపేందుకు నా వంతు కృషి చేస్తాను పెద్దలపై గౌరవంగా నడుచుకుంటానని చెడుకు దూరంగా ఉంటానని నేను ఇలాంటి విషయాల పట్ల ఎల్లప్పుడూ బాధ్యతగా వ్యవహరిస్తానని నా కుటుంబము పాఠశాల సమాజం నా మాతృభూమి భారతదేశం గర్వించేలా ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాం అని పిల్లలచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ అరుణాదేవి ఉపాధ్యాయులు బోరు కృష్ణయ్య బోయ మల్లేష్ కే వెంకటయ్య కే సికిందర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒక్క కాల్లో బ్యాంకింగ్ సేవలు

### ఖాతాదారులకు అవగాహన కల్పించిన నంచర్ల బ్యాంక్ మేనేజర్ రాజేష్ కుమార్

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:** మహమ్మదాబాద్: మండల పరిధిలోని నంచర్ల గ్రామంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ రాజేష్ కుమార్ బుధవారం బ్యాంకు ఖాతాదారులకు కొత్త టోల్ ఫ్రీ నెంబర్ల ద్వారా ఇంటి దగ్గరే నుండి బ్యాంకింగ్ సేవలను వినియోగించుకోవచ్చునని అవగాహన కల్పించారు 18001234,18002100 ఈ నెంబర్లకు కాల్ చేసి అకౌంట్ నెంబర్ చివరి నాలుగు అంకెలను జోడిస్తే మన అకౌంటులో ఎంత బ్యాలెన్స్ ఉందో తెలుస్తుంది. ఏటీఎం కార్డు దొంగిలించిన, పోయిన ఏటీఎం కార్డు పిన్ నెంబర్ జనరేట్ చేసుకోవాలనుకున్న, మార్చుకోవాలనుకున్న రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ నుంచి సబ్ బ్లాక్ %శశశశ% అని 567676కి ఎస్ ఎం ఎస్ పంపించాల్సి ఉంటుంది. ఇక్కడ %శశశశ% అనేది కార్డ్ నంబర్లోని చివరి 4 అంకెలను సూచిస్తుంది.ఫోన్ ద్వారా చేసుకోవచ్చని వినియోదారులకు అవగాహన కల్పించారు.

టోల్ ఫ్రు నం: 1800 1234

1800 2100 లభిస్తున్న సేవలు

1. బ్యాలెన్స్ విచారణ మరియు ఆఖరి 5 లావాదేవలు
2. అకౌంట్ స్టేట్మెంట్
3. ఎటిఎం పిన్ జెనరేట్ చేయండి/మార్చండి
4. ఎటిఎం కార్డు బ్లాక్/పునఃజారీ/డిశ్పాచ్ స్టేటస్
5. హెూమ్ /ఎడ్యుకేషన్ లోన్ ఇంటరెస్ట్ సర్టిఫికెట్
6. డిపాజిట్ ఇంటరెస్ట్ సర్టిఫికెట్ / టిడిఎస్ వివరాలు
7. సిఐఎఫ్ మరియు హెూమ్ బ్రాంచ్ సమాచారం 8. యోనో/ఐ ఎన్ బి సంబంధ సందేహాలు
9. చెక్కుబుక్ జారీ/స్టాప్ చెక్
10. ఇంటర్నెట్ బ్యాంకింగ్ యూజర్ ఐడి/యుపిఐ ఐడి బ్లాకింగ్
11. డిపాజిట్ మరియు లోన్ ప్రోడక్ట్ల విశిష్టతలు

మరియు మరెన్నో సర్వీసులు... బ్యాంకు ద్వారా లభిస్తాయని బ్యాంకు లబ్ధిదారులకు తెలియజేశారు.

## వనపర్తి లో నేటి నుండి జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

### జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :**నేటి నుండి మూడు రోజులపాటు న జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన వనపర్తి పట్టణంలోని సూర్యచంద్ర ప్యాలెస్ హైస్కూల్ లో నిర్వహిస్తున్నట్లు వనపర్తి జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి చిన్నారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి లు పాల్గొంటారని పేర్కొన్నారు.

# సింగరేణిలో కార్బన్ డయాక్సైడ్ నుండి మిథనాల్ తయారీ ప్లాంట్ ఏర్పాటు





**అగ్నిధార న్యూస్. మందమర్రి. నవంబర్ 20. :** దేశంలోనే తొలిప్రయోగాత్మక ప్లాంట్రోజుకు 500 కేజీల కార్బన్ డయాక్సైడ్ నుండి,180 కేజీల మిథనాల్ తయారీకోల్ ఇండియా, ప్రైవేట్ సంస్థలతో కలిసి ఏర్పాటు,ప్రయోగం సఫలం అయితే భారీ మిథనాల్ యూనిట్ స్థాపనకు సంసిద్ధం.డిసెంబరు 31 నాటికి పూర్తి. సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు.సింగరేణి భవన్ నవంబర్ .18.2024.

పర్యావరణహిత చర్యలకు పెట్టింది పేరుగా.. ఉన్న సింగరేణి సంస్థ మరో వినూత్న వ్యాపార విస్తరణ ఆవిష్కరణకు రంగం సిద్ధమైంది. దేశంలోనే మొట్టమొదటిసారిగా కార్బన్ డయాక్సైడ్ వాయువు నుంచి మిథనాల్ ను ఉత్పత్తి చేసే, ప్రయోగాత్మక ప్లాంటును సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ఆధారంగా కంపెనీ ఏర్పాటు చేస్తోంది. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో బొగ్గును మండించగా వెలువడే వాయువు నుండి రోజుకు 500 కేజీల పరిమాణం గల, కార్బన్ డయాక్సైడ్ ను సేకరించి, దీనిని హైడ్రోజన్ వాయువుతో కుదింపు చేసి, చివరిగా మిథనాల్ ద్రవాన్ని పొందే ప్రక్రియను ఈ ప్లాంట్ లో చేపట్టనున్నారు. ఈ ప్రయోగాత్మక ప్లాంట్ నిర్మాణం ఇప్పటికే ప్రారంభమైందని, డిసెంబర్ 31 నాటికి పూర్తవుతుందని, సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ తెలియజేశారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో.. లాంఛనంగా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో బొగ్గు మండించగా వచ్చే కర్బన ఉద్గారాలను 99.9 శాతం వరకు, వాతావరణంలో కలవకుండా నివారించడం కోసం ఇ.ఎస్.పీ. (ఎలక్ట్రో స్టాటిక్ ప్రెసిపిటేటర్స్) ను నెలకొల్పడం జరిగిందన్నారు. ఈ విధానంలో చివరిగా వాతావరణంలోకి అనుమతించబడిన వాయువు నుండి, మాత్రమే ఈ కార్బన్ డయాక్సైడ్ వాయువును స్వీకరించడం జరుగుతుందన్నారు. థర్మల్ పవర్ ప్లాంట్ చిమ్నికి అనుబంధంగా ఈ ప్రయోగాత్మక ప్లాంట్ నిర్మాణం జరుగుతోందన్నారు.పూర్తయిన సివిల్ నిర్మాణాలు,ఈనెలలో యంత్రాల ఏర్పాటు,కార్బన్ డయాక్సైడ్ నుండి మిథనాల్ తయారు చేసే ప్లాంట్ లో.. ఇప్పటికే సివిల్ నిర్మాణాలు పూర్తయ్యాయి. వీటిలో కార్బన్ డైయాక్సైడ్ను సంగ్రహించే యూనిట్ ను, హైడ్రోజన్ జనరేషన్ యూనిట్ ను, కంప్రెషన్ యూనిట్ ను, మిథనాల్ డిస్టిలేషన్ యూనిట్ ను ఏర్పాటు చేయనున్నారు. ఈ యంత్ర విభాగాలలో కొన్ని ఇప్పటికే నిర్మాణ ప్రాంతానికి చేరుకోగా మరికొన్ని ఈ నెలాఖరుకు చేరుకోనున్నాయి. సింగరేణి సౌజన్యంతో, నిర్మాణ సారథ్యంలో ..

సింగరేణి సౌజన్యంతో, నిర్మాణ సారథ్యంలో కోల్ ఇండియా అనుబంధ రీసర్చ్ యూనిట్ అయిన సీఎం పిడిఐఎల్ వారి ఆర్థిక సహకారంతో, ఈ ప్లాంట్ నిర్మాణం చేపట్టడం జరిగింది. నిర్మాణ బాధ్యత, ప్లాంట్ నిర్వహణను బెంగళూరుకు చెందిన జవహర్లాల్ నెహ్రూ సెంటర్ ఫర్ అడ్వాన్స్డ్ సైంటిఫిక్ రీసెర్చ్, బ్రెత్ అప్లైడ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి అప్పగించడం జరిగింది. ఈ ప్లాంట్ నిర్మాణానికి సుమారు 20 కోట్ల రూపాయల ఖర్చు కానుంది.మిథనాల్ తో బహువిధ వ్యాపార ప్రయోజనాలు ఈ ప్రయోగాత్మక ప్లాంటు ప్రారంభమైన తర్వాత రోజుకు 180 కేజీల మిథనాల్ తయారు జరగనుంది. ప్రస్తుతం దీనిని ఎవరికీ విక్రయించ బోవడం లేదు. ప్రయోగం విజయవంతం అయితే పెద్ద ఎత్తున మిథనాల్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి సింగరేణి సంసిద్ధంగా ఉంది. మిథనాల్ ను ఎరువుల తయారీలో, అక్రిలిక్ ప్లాస్టిక్, సింథటిక్ ఫైబర్ వస్త్రాల తయారీలో, ప్లైవుడ్, పెయింట్స్ తయారీలో కూడా విస్తృతంగా వినియోగిస్తారు.కనుక వ్యాపార విస్తరణ చర్యలో భాగంగా పెద్ద ఎత్తున మిథనాల్ ప్లాంట్ ఏర్పాటు చేసి, ఈ మిథనాల్ ను వివిధ పరిశ్రమలకు సింగరేణి సంస్థ అమ్ముకునే అవకాశం ఉంది. దేశీయ అవసరాల కోసం వినియోగిస్తున్న 120 మిలియన్ టన్నుల మిథనాల్ లో దాదాపు 80 మిలియన్ టన్నులను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. దేశీయంగా ఉత్పత్తి దిశగా ఈ ప్రయోగాత్మక ప్రాజెక్టు విజయవంతం అయితే, అది భవిష్యత్లో ఏర్పాటు చేసే ప్లాంట్ల ద్వారా.. దేశానికి ఎంతో ఆర్థికంగా ఎంతో లబ్ధి చేకూర్చే అవకాశాలు ఉన్నాయి.

## కొనుగోలు సెంటర్లో వడ్లనిఅమ్ముకొని బోనస్ పొందండి

### జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ :** రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోఅమ్ముకొని మద్దతు ధర తో పాటు బోనస్ ను పొందాలనిజిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ అన్నారు బుధవారం మహమ్మదాబాద్ మండలం సంగాయపల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు రైతులతో ఆయన మాట్లాడారు సన్న రకం ధాన్యానికి 500 రూపాయలు బోనస్ పై రైతులకు అవగాహన కల్పించారు అదేవిధంగా వడ్లలో రాళ్లు, మట్టిపెళ్ళలు, తాలు గింజలు, లేకుండా చూసుకోవాలని తేమశాతం అధికంగా ఉండకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం వేరుశెనగ చేనును క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు.పొగాకు లద్దిపురుగు నివారణవేసవిలో ట్రాక్టరుతో లోతుగా దుక్కులు చేయడం వలన ప్యూపా దశలో బయటపడ్డ ఎండవేడిమికి , పక్షుల బారిన పడి నాశనం అవుతాయి. గుడ్ల సముదాయాన్ని, పిల్ల పురుగుల సముదాయాలను ఆకులతో సహా ఏరి నాశనం చేయాలి.వేరుశనగ పైరు చుటూ 50-100 అముదము, ప్రొద్దుతిరుగుడు మొక్కలను ఎర పంటలుగా నాటాలి. ఆ విధంగా రెక్కలపురుగుల ఉధృతిని అంచనా వేయాలి. ఎకరానికి పంటపై ఒక అడుగు ఎత్తులో 20 పక్షి స్థావరాలను ఏర్పాటు చేసుకోవాలి.గ్రుడ్లు/ చిన్న లద్దెపురుగు సముదాయమునూ అకులపై కనిపించిన వెంటనే 5 శాతం వేప గింజల కషాయము అనగా 10 కిలోల వేప గింజల పొడి, 200 లీటర్ల నీటికి 12 గంటలు నానబెట్టి వడగట్టి ఎకరా పైరుపై సాయంత్రం వేళల్లో పిచికారి చేయాలి.చిన్న లద్దె వురుగు నివారణకు క్వినాల్ ఫాస్ 400 మి.లీ. లేదా క్లోరోఫైరిఫాన్ 500 మి.లీ. మందును 200 లీ. నీటికి కలుపుకొని ఎకరానికి పిచికారి చేసుకోవాలి. బాగా ఎదిగిన లద్దె పురుగు నివారణకు నోవాల్యురాన్ 200 మి.లీ. లేదా థయోడికార్డ్ 200 గ్రా. లేదా క్లోరిపైరిఫాస్ 500 మి.లీ. లేదా క్లోరాంత్రనిలిప్రోల్ 60 మి.లీ.లలో ఒక మందును 200 లీ. నీటికి కలిపి పిచికారి చేయాలి.బాగా ఎదిగిన లార్వాలు,లద్దె పురుగులు నివారణకు విషపు ఎరను 10 కి. తవుడు, 1 బెల్లం, 1/2 లీ. క్లోరిపైరిఫాస్ తయారు చేసి సాయంత్రం వేళల్లో చిన్న చిన్న ఉండలుగా చేసి పంటలో వెదజల్లాలి. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ మండల వ్యవసాయ అధికారి నరేందర్ పవన్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన




**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :**బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని వనపర్తి జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ శ్రీవాణి, సలోమి అన్నారు. జిల్లా మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పెద్దమందడి మండల కేంద్రంలోని కేజీబీవి విద్యార్థులకు బాల్యవివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.వారు మాట్లాడుతూ చిన్న వయసులోనే పెళ్లి చేయడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని అన్నారు.

## ప్రణాళిక బద్ధంగా పట్టణాభివృద్ధి



**అగ్ని ధార న్యూస్ సుల్తానాబాద్ :** టియుఎఫ్ఐడిసి కింద సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 1వ, 11వ వార్డులకు కలిపి మంజూరైన రూ.41.21 ల నిధులతో శాస్త్రి నగర్ లో సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ, సుల్తానాబాద్ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఇందుకోసం వివిధ శాఖల నుండి నిధులు సమకూర్చడం జరుగుతుందని వివరించారు. పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలు, రక్షిత మంచినీటి సరఫరాకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రజల మౌలిక సదుపాయాలను తీర్చేందుకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్టు వివరించారు. రైతులకు సన్న వడ్లకు గతంలో ఇచ్చిన హామీ మేరకు క్వింటాలకు రూ. 500 చొప్పున బోనస్ రైతుల ఖాతాలో జమ అవుతుందని వివరించారు. అనంతరం శాస్త్రి నగర్ లోని శ్రీ మడేలయ్య స్వామి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత, మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్, మాజీ సర్పంచ్ సాయిరి పద్మ, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# బిజినెస్


# నగరానికి ఊపిరి పోస్తున్న ఎలక్ట్రిక్ వాహనాలు

## రూ.10,20 నాణేలు తీసుకోకుంటే మూడేళ్ల జైలు శిక్ష!



చాలా మంది దుకాణదారులు 10, 20 రూపాయల నాణేలు తీసుకోవడానికి నిరాకరిస్తున్నారు. ఇవి నకిలీవని, చెల్లవంటూ దుకాణాదారులతో పాటు ఇతరులకు కూడా తీసుకోవడం లేదు. ఈ నాణేలు చెల్లుబాటు అవుతాయని ప్రభుత్వం, ఆర్బీఐ, బ్యాంకులు పదేపదే చెబుతున్నప్పటికీ చాలా మంది వీటిని తీసుకోవడానికి నిరాకరిస్తున్నారు. తాజాగా మరోజారీ ఆర్బీఐ హెచ్చరిక జారీ చేసింది. ఈ నాణేలు తీసుకోకపోతే చట్టరీత్యా నేరమని మీకు తెలుసా? మీరు అలాంటి వ్యక్తులపై కూడా ఫిర్యాదు చేయవచ్చు. ఎవరైనా నాణేలను స్వీకరించడానికి నిరాకరిస్తే (నాణెం చెలామణిలో ఉంటే) అతనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయవచ్చు. అతనిపై ఇండియన్ కరెన్సీ యాక్ట్, ఐపీసీ సెక్షన్ల కింద చర్యలు తీసుకోనున్నారు. ఈ విషయంపై రిజర్వ్ బ్యాంకుకు కూడా ఫిర్యాదు చేయవచ్చు. దీని తర్వాత, దుకాణదారుడు లేదా నాణేలను స్వీకరించడానికి నిరాకరించిన వారిపై చర్యలు తీసుకోవచ్చు. భారతదేశంలో రూ.10 నాణెం విడుదలైన రెండు దశాబ్దాలు గడిచినా, ఇప్పటికీ చాలా మంది ప్రజలు చట్టబద్ధమైన కరెన్సీగా స్వీకరించేందుకు సంకోచిస్తున్నారు. హైదరాబాద్‌లో ఇప్పటికే కొన్ని దుకాణాలు, ప్రాంతాల్లో రూ.10 నాణెం తీసుకోని వారు మూడు సంవత్సరాల జైలుకు గురవుతారు అని హెచ్చరిక బోర్డులు కూడా పెట్టారు. తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల కాలంలో బ్యాంకులు కూడా ప్రజల్లో, వ్యాపారాల్లో రూ.10 కాయిన్లపై అవగాహన కల్పిస్తున్నారు. దీంతో హెూటల్స్, క్యాంటీన్లు రూ.10 నాణెం తీసుకోవడం ప్రారంభిస్తున్నాయి. అయినా చాలా మంది తీసుకోవడం లేదు.

## డీప్‌ఫేక్ వీడియోలపై ఆర్బీఐ వార్నింగ్



డీప్‌ఫేక్ వీడియోలు మరోసారి కలకలం రేపాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ పేరిట డీప్‌ఫేక్ వీడియోలు అలజడి సృష్టించాయి. ఇన్వెస్టర్లకు సలహాలు ఇస్తున్నట్లుగా సోషల్ మీడియాలో వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఈ వీడియోలపై ఆర్బీఐ స్పందించింది. ఇలాంటి వీడియోల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచిస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది. వీడియోలో ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ మాట్లాడుతున్నట్లుగా ఉన్న డీప్‌ఫేక్ వీడియోలు ఇంటర్నెట్‌లో చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా కొన్ని పెట్టుబడి పథకాలు తెస్తున్నట్లుగా.. ఫలానా పథకంలో పొదుపు చేసుకోవాలంటూ సలహాలు ఇస్తున్న వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఈ వీడియోలు ఆర్బీఐ దృష్టికి రావడంతో అప్రమత్తంగా ఉండాలంటూ ప్రజలకు సూచించింది. సదరు వీడియోలతో ఆర్బీఐ అధికారులకు ఎలాంటి సంబంధం లేదని, అవన్నీ ఫేక్ వీడియోలు అంటూ స్పష్టంచేసింది. ఆర్బీఐ ఎప్పుడూ పెట్టుబడులకు సంబంధించిన సలహాలు ఇవ్వబోదని తేల్చిచెప్పింది. గతంలో కూడా ఇలాంటి డీప్‌ఫైక్ వీడియోలు కలకలం రేపాయి. ప్రముఖ నాయకులు, నటుల వీడియోలు హల్‌చల్ చేశాయి. దీంతో ఆయా ప్రముఖుల అప్రమత్తతతో కొట్టిపారేశారు. అలాంటి వీడియోలు నమ్మొద్దని సూచించారు. సోషల్ మీడియా విచ్చలవిడి పెరిగిన తర్వాత.. ఇలాంటి ఫేక్ వార్తలు బాగా విపరీతంగా వైరల్ అవుతున్నాయి.



దేశంలో చాలా మంది ఇప్పుడు పెట్రోల్, డీజిల్ వాహనాల నుండి ఎలక్ట్రిక్ వాహనాలకు మారాలని చూస్తున్నారు. గత కొన్ని నెలల గణాంకాలు కూడా ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. కంపెనీలు కూడా ఈ విభాగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయి. అయితే, ఎలక్ట్రిక్, పెట్రోల్ వాహనాల ప్రయోజనాల గురించి చాలా మంది అయోమయంలో ఉన్నారు. మరీ ముఖ్యంగా, మైలేజ్/రేంజ్ ఈ గందరగోళానికి కారణంగా తెలుస్తోంది. అందుకే ఏది కొనాలో తెలియక చాలామంది తికమకపడుతున్నట్లు తెలిసింది. ఏది ఏమైనా ఎలక్ట్రిక్ వాహనాలు కొనేవారి సంఖ్య ఇటీవల కాలంలో గణనీయంగా పెరిగిందనే చెప్పాలి. పెరుగుతున్న ఇంధన ధరలు, కాలుష్యం కారణంగా.. ప్రభుత్వాలు, ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలు కొనేలా ప్రోత్సహిస్తున్నాయి. వీటిపై భారీగా సబ్సిడీలు ఇవ్వడంతో సామాన్యులు సైతం ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుపై ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేసే వారికి కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎలక్ట్రిక్ వాహనాలపై సబ్సిడీని మరోసారి పొడిగించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం. ఈవీలను కొనుగోలు చేసే వారి కోసం కేంద్ర ప్రభుత్వం ఫేమ్ సబ్సిడీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ నేపథ్యంలో ఈ పథకాన్ని పొడిగించే అవకాశం ఉందని పలు నివేదికలు చెబుతున్నాయి. అదే జరిగితే ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేసే వారికి భారీ ఊరట లభిస్తుందని చెప్పవచ్చు. ఈవీల వినియోగాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఫేమ్ సబ్సిడీ పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం చెల్లుబాటు గడువు ముగిసినప్పటికీ, ఈవీల వినియోగాన్ని పెంచడానికి కేంద్రం ఇప్పటికే ఈ పథకం చెల్లుబాటును అనేక సార్లు పొడిగించింది. ప్రస్తుతం, ఈ పథకం మార్చి 2024 వరకు చెల్లుబాటులో ఉంది. ఫేమ్ సబ్సిడీ పథకం చెల్లుబాటును ఈ ఆర్థిక సంవత్సరం తర్వాత పొడిగించాలని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తోందని ప్రభుత్వ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఇది ఇలా ఉంటే ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుపై రోడ్డు టాక్స్, రిజిస్ట్రేషన్ ఛార్జీలను ఎత్తివేయడంతో ఈ రంగానికి సరికొత్త ఊపిరి పోసినట్లు అయింది.

# బంగారం రుణాలకు ఇక ఈఎంఐ పేమెంట్స్

అత్యవసర పరిస్థితుల్లో తలెత్తే ఆర్థిక సమస్యల పరిష్కారానికి ఒక్కోసారి బంగారం తాకట్టు పెట్టి రుణం తీసుకోవాల్సి వస్తుంది. బంగారం తాకట్టు రుణాలు సురక్షితమైనా.. ఈ రుణాలను వాయిదాలపై చెల్లించే ఫెసిలిటీ లేదు. ఈ నేపథ్యంలో బంగారం రుణాలను ఈఎంఐల్లో చెల్లించే పద్ధతిని అందుబాటులోకి తేవాలని ఆర్బీఐ యోచిస్తున్నట్లు తెలిసింది. ఈ రుణాల మంజూరు విషయంలో అవకతవకలు వెలుగు చూస్తున్న నేపథ్యంలో ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకున్నదని వార్తలొచ్చాయి. ప్రస్తుతం బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు బంగారం తాకట్టుపై ఇచ్చే రుణాల చెల్లింపునకు బుల్లెట్ రీపేమెంట్ ఆప్షన్ ఇస్తున్నాయి. లోన్ టెన్యూర్ పూర్తయిన తర్వాత రుణ గ్రహీత తాను తీసుకున్న మొత్తం రుణం ఒకేసారి చెల్లించే విధానమే బుల్లెట్ పేమెంట్. అలా కాకుండా గడువుకు ముందే నిధులు అందుబాటులో ఉంటే అసలూ వడ్డీ చెల్లించి రుణ గ్రహీత తాను తాకట్టు పెట్టిన బంగారం విడిపించుకునే సౌకర్యం ఉంటుంది. బంగారం రుణాల మంజూరు విషయంలో అవకతవకలు జరుగుతున్నాయని ఆర్బీఐ ఇటీవల గుర్తించింది. బంగారం విలువ నిర్ధారణలో లోపాలు, వేలంలో పారదర్శకత లేమి వంటి అంశాలు వెలుగులోకి వచ్చాయి. కొందరు రుణ గ్రహీతలు వడ్డీ చెల్లించి బంగారం రుణాలను దీర్ఘకాలం కొనసాగిస్తున్నట్లు ఆర్బీఐ గుర్తించింది. అందువల్లే బంగారం తాకట్టుపై రుణాలకూ ఈఎంఐ ఆప్షన్ అమల్లోకి తెచ్చే విషయం పరిశీలిస్తున్నామని ఇటీవల జారీ చేసిన సర్క్యులర్‌లో ఆర్బీఐ పేర్కొన్నట్లు సమాచారం. గత సెప్టెంబర్ 20కల్లా బ్యాంకులన్నీ సుమారు 1.4 లక్షల కోట్ల విలువైన బంగారం రుణాలు మంజూరు చేశాయని ఆర్బీఐ గణాంకాలు పేర్కొంటు న్నాయి. గతేడాదితో పోలిస్తే ఇది 14.6 శాతం ఎక్కువ.



## ఐపీఎల్ చరిత్రలో వేలంలోకి ఎంట్రీ ఇచ్చిన
# నలుగురు అత్యంత పిన్నయస్కులు వీళ్లే!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ -2025కి ముందు మెగావేలం నవంబర్ 24, 25 తేదీల్లో సౌదీ అరేబియాలోని జెడ్డా వేదికగా జరగనున్నది. యువ క్రికెటర్లతోపాటు సీనియర్ ఆటగాళ్లు వేలానికి రానున్నారు. ఐపీఎల్ యువ ఆటగాళ్లకు కీలకంగా మారనున్నది. ఐపీఎల్‌లో మంచి ప్రదర్శన కనబరిస్తే జాతీయ జట్టులో ఎంపికయ్యే అవకాశాలున్నాయి. ఇప్పటికే పలువురు ఆటగాళ్లు ఐపీఎల్‌లో రాణించి.. జాతీయ జట్టులో చోటు సాధించారు. ఈ సారి వేలం పూల్‌లో 318 మంది అన్‌క్యాప్డ్ ఇండియన్ ప్లేయర్స్, 12 మంది అన్‌క్యాప్డ్ ప్లేయర్స్ సహా మొత్తం 574 మంది ఆటగాళ్లు ఉన్నారు. షార్ట్‌లిస్ట్ చేసిన ఆటగాళ్ల జాబితాలో 366 మంది భారతీయ ఆటగాళ్లు, 208 మంది విదేశీ క్రికెటర్లు ఉన్నారు. ఈ వేలం యువ క్రికెటర్లకు కీలకం కానున్నది. 204 మంది ఆటగాళ్లను ఫ్రాంచైజీలు తీసుకోనుండగా.. ఇందులో 70 మంది విదేశీ ఆటగాళ్లకు చోటు కల్పించనున్నది. ఇప్పటి వరకు జరిగిన లీగ్ వేలం చరిత్రలో అత్యంత పిన్న వయస్కుల ఆటగాళ్ల గురించి ఓసారి తెలుసుకుందాం..!



### ముజీబ్ ఉర్ రెహ్మాన్

ముజీబ్ ఉర్ రెహ్మాన్ ఆఫ్ఘనిస్తాన్ మిస్టరీ స్పిన్నర్. 2048లో 16 సంవత్సరాల 296 రోజుల వయసులో ఐపీఎల్ వేలంలో అత్యంత పిన్న వయస్కుడైన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. షార్ట్‌లిస్ట్ అయిన తర్వాత అతన్ని పంజాబ్ కింగ్స్ (అప్పటి పంజాబ్ కింగ్స్ ) రూ.4 కోట్లకు తీసుకుంది. అదే సంవత్సరంలో అతను 11 మ్యాచ్‌లలో 14 వికెట్లు పడగొట్టాడు. అదే ఏడాది భారత్‌తో జరిగిన చారిత్రాత్మక తొలి టెస్టు మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్థాన్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఆ తర్వాత మరో మైలురాయిని సాధించాడు. తర్వాతి రెండుసీజన్లలో పంజాబ్ ఫ్రాంచైజీ అతన్ని కొనసాగించింది. కానీ, ఏడు మ్యాచ్‌లలో కేవలం మూడు వికెట్లతో నిరాశపరిచాడు. ఆ తర్వాత అతన్ని సన్‌రైజర్స్ హైదరాబాద్ తీసుకుంది. ఆడిన ఒక్క మ్యాచ్‌లో రెండు వికెట్లు పడగొట్టాడు. ఈ సారి మరోసారి వేలంలోకి రానున్నాడు.

### ప్రయాస్ రే బర్మన్

బెంగాల్‌కు చెందిన ప్రయాస్ రే బర్మాన్ 2019 ఐపీఎల్ వేలంలోకి ఎంట్రీ ఇచ్చాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అతన్ని రూ.1.5 కోట్లకు కొనుగోలు చేసింది. 16 సంవత్సరాల 54 రోజుల వయస్సులో ఐపీఎల్‌లో కాంట్రాక్ట్ సంపాదించిన అతి పిన్న వయసుగల ఆటగాళ్లలో ఒకడు. మార్చి 31, 2019న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో అరంగేట్రం చేశాడు. ఆ సీజన్‌లో నాలుగు ఓవర్లు వేసినా వికెట్ల పడగొట్టలేకపోయాడు. బ్యాట్‌తో 19 పరుగులు చేసినా ఆ తర్వాత మ్యాచ్‌లలో అవకాశం దక్కలేదు. అతను ఆడిన ఏకైక ఐపీఎల్ మ్యాచ్ ఇదే. దురదృష్టవశాత్తు 2020 సీజన్‌కు ముందు ఆర్‌సీబీ విడుదల చేసింది. అప్పటి నుంచి ఐపీఎల్‌లో మళ్లీ కనిపించలేదు. బెంగాల్ జట్టు తరఫున ఆడినా పెద్దగా రాణించలేకపోయాడు.

### అల్లా గజన్‌ఫర్


అల్లా గజన్‌ఫర్ ఆఫ్ఘన్ ఆటగాడు. ఐపీఎల్ 2023లో ఎంట్రీ ఇచ్చాడు. కేవలం 15 ఏళ్ల 161 రోజుల వయస్సులో ఐపీఎల్ వేలంలోకి ప్రవేశించి వార్తల్లో నిలిచాడు. అయితే, అతను అప్పట్లో అమ్ముడవలేదు. 2024లో ముజీబ్ ఉర్ రెహమాన్ స్థానంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌లో చేరగా.. అదృష్టం మారింది. ముంబయి ఇండియన్స్ గత సీజన్‌కు ముందు అతన్ని నెట్‌బౌలర్‌గా తీసుకుంది. అయితే, వీసా కారణాలతో రాలేకపోయాడు. ఇటీవల షార్జాలో బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో 26 పరుగులిచ్చి ఆరు వికెట్లు పడగొట్టాడు. ఈ బౌలర్ స్పెల్‌లో బంగ్లాదేశ్ కేవలం 11 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయింది. ఇప్పటికే ఎనిమిది వన్డేల్లో ఆఫ్ఘనిస్తాన్‌కు ప్రాతినిధ్యం వహించిన గజన్‌ఫర్ ఎమర్జింగ్ ఆసియా కప్ 2024లో కూడా మంచి ప్రదర్శన కనబరిచాడు.

### వైభవ్ సూర్యవంశీ

బీహార్‌కు చెందిన వైభవ్ సూర్యవంశీ కేవలం 13 ఏళ్ల 242 రోజుల వయసులో ఐపీఎల్ వేలానికి అర్హత సాధించిన అతి పిన్న వయస్కుడిగా చరిత్ర సృష్టించాడు. అన్‌క్యాప్డ్ బ్యాట్స్‌మన్ విభాగంలో 491వ స్థానంలో ఈ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ ఉన్నాడు. చిన్న వయస్సులోనే బ్యాట్‌తో గొప్ప ప్రదర్శన చేశాడు. జనవరి 2024లో బీహార్ తరఫున ఫస్ట్-క్లాస్ అరంగేట్రం చేసిన తర్వాత.. సెప్టెంబర్ ఇండియా %ఖ19 ఎం% ఆస్ట్రేలియా %ఖ%19 యూత్ టెస్ట్ సిరీస్‌లో సూర్యవంశీ అద్భుతమైన సెంచరీతో అందరి దృష్టిని ఆకర్షించాడు. సూర్యవంశీ రాబోయే అండర్-19 ఆసియా కప్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉంది. భవిష్యత్‌లో మరింత రాణిస్తే ఫ్రాంచైజీలు అతని కోసం పోటీపడే అవకాశాలున్నాయి.

## ఫుట్‌బాల్ అభిమానులకు గుడ్‌న్యూస్..
## కేరళలో ఆడనున్న లియోనిల్ మెస్సి

**తిరువనంతపురం:** ఫుట్‌బాల్ లెజెండరీ ప్లేయర్ లియోనిల్ మెస్సీతో పాటు అర్జెంటీనా జట్టు వచ్చే ఏడాది కేరళలో పర్యటించనున్నారు. అక్కడ ఓ ఇంటర్నేషనల్ మ్యాచ్ ఆడనున్నారు. కేరళ క్రీడాశాఖ మంత్రి అబ్దురహ్మాన్ ఈ విషయాన్ని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోనే ఆ మ్యాచ్‌ను నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. అర్జెంటీనా జట్టు కేరళలో రెండు మ్యాచ్‌లు ఆడనున్నట్లు ఆయన తెలిపారు. కొచ్చి వేదికను ఖరారు చేశారు. అయితే అర్జెంటీనాతో తలపడే జట్టు కోసం ఇంకా అంచనా వేస్తున్నారు. ఖతార్ లేదా జపాన్‌తో అర్జెంటీనా తలపబడే అవకాశాలు ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అర్జెంటీనా ఫుట్‌బాల్ అసోసియేషన్‌తో స్పెయిన్‌లో జరిగిన చర్చలు దీనిపై నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి వెల్లడించారు. ఏఎఫ్ఏకు చెందిన బృందం త్వరలో కేరళలో పర్యటించనున్నారు. ఆ మ్యాచ్‌లకు స్పాన్సర్‌గా వ్యవహరించేందుకు కేరళ వ్యాపార సంఘాలు సిద్ధంగా ఉన్నట్లు మంత్రి చెప్పారు.



# స్పోర్ట్స్

## ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్ విడుదల.. మూడోస్థానానికి చేరిన యువ సంచలనం తిలక్ వర్మ



ఐసీసీ తాజాగా టీ20 ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్‌లో వరుస సెంచరీలు సాధించిన టీమిండియా యువ స్టార్ బ్యాటర్ తిలక్ వర్మ ఏకంగా 69 స్థానాలను మెరుగుపరుచుకొని ఏకంగా టాప్-కి చేరుకున్నాడు. తిలక్ టీ20 బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో టాప్-10లో చోటు సంపాదించడం ఇదే తొలిసారి. ఇంగ్లండ్ ఆటగాడు లియామ్ లివింగ్‌స్టోన్‌ను వెనక్కి నెట్టి భారత స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా నెంబర్ వన్ ఆల్ రౌండర్‌గా నిలిచాడు. ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో పాండ్యా బ్యాట్‌తో పాటు బాల్‌తోనూ అద్భుత ప్రదర్శన చేశాడు. నాలుగు మ్యాచ్‌ల సిరీస్‌ను టీమిండియా 3-1 తేడాతో గెలుచుకున్నది. టీ20 ఆల్‌రౌండర్ల జాబితాలో హార్దిక్ నంబర్ వన్ ర్యాంక్‌కు చేరుకోవడం ఇది రెండోసారి. ఐసీసీ తాజా ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా ఆటగాడు మార్కస్ స్టోయినిస్ నాలుగో స్థానంలో, శ్రీలంక మాజీ కెప్టెన్ వనిందు హసరంగ ఐదో స్థానంలో నిలిచారు. దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్‌లో టీమిండియా యువ ఆటగాడు తిలక్ 280 పరుగులు సాధించాడు. ఇందులో రెండు సెంచరీలు ఉన్నాయి. దాంతో ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో 69 స్థానాలను మెరుగుపరుచుకొని మూడోస్థానానికి చేరుకున్నాడు. నెంబర్ వన్ బ్యాట్స్‌మెన్‌గా ఆస్ట్రేలియా ఆటగాడు ట్రావిస్ హెడ్ కొనసాగుతుండగా.. రెండోస్థానంలో ఇంగ్లండ్ ఆటగాడు ఫిల్ సాల్ట్ ఉన్నాడు. ఇక టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఒక స్థానం దిగజారి నాలుగో స్థానానికి చేరుకున్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్‌లో రెండు సెంచరీలు సాధించిన సంజూ శాంసన్.. టీ20 బ్యాట్స్‌మెన్ ర్యాంకుల జాబితాలో 17 స్థానాలను మెరుగుపరుచుకొని 22వ స్థానానికి చేరాడు. ట్రిస్టన్ స్టబ్స్ మూడు స్థానాలు ఎగబాకి 23వ స్థానానికి, హెన్రిచ్ క్లాసెన్ ఆరు స్థానాలు ఎగబాకి 59వ స్థానానికి చేరుకున్నారు. శ్రీలంక కుడిచేతి వాటం బ్యాట్స్‌మెన్ కుశాల్ మెండిస్ టీ20 బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో 12వ ర్యాంక్‌కు చేరుకోగా, వెస్టిండీస్‌కు చెందిన షాయ్ హెూప్ 16 స్థానాలు ఎగబాకి 21వ స్థానానికి చేరుకున్నాడు. కాగా, పాకిస్థాన్‌పై హాఫ్ సెంచరీ చేయడంతో ఆస్ట్రేలియా ఆటగాడు మార్కస్ స్టోయినిస్ 10 స్థానాలు ఎగబాకి 45వ స్థానానికి చేరుకున్నాడు. భారత ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ మూడు స్థానాలు ఎగబాకి తొమ్మిదో స్థానానికి చేరుకున్నాడు. అతని కెరీర్లో ఇదే బెస్ట్ ర్యాంకింగ్ కావడం విశేషం.

# తాను ప్రస్తుతం సింగిల్‌గానే ఉన్నా



ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ లీడింగ్‌లో కొనసాగుతోంది మీనాక్షి చౌదరి సుశాంత్ నటించిన ఇచ్చట వాహనములు నిలపరాదు సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది. ఈ భామ ఇటీవలే లక్కీ భాస్కర్ సినిమాతో సూపర్ హిట్ కొట్టింది. ఈ భామ అక్కినేని సుశాంత్‌ను పెళ్లి చేసుకోబోతుందని ఇండస్ట్రీ సర్కిల్‌లో వార్తలు హల్ చల్ చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై మీనాక్షి చౌదరి క్లారిటీ ఇచ్చేసింది. మెకానిక్ రాకీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో భాగంగా ఈ విషయమై మాట్లాడుతూ.. తాను కూడా ఈ పుకార్లను విన్నానని చెప్పింది. వెడ్డింగ్ అంటూ వస్తోన్న వార్తలను కొట్టిపారేస్తూ.. తాను ప్రస్తుతం సింగిల్‌గానే ఉన్నానని స్పష్టం చేసింది. అంతేకాదు సలార్ 2లో తాను భాగస్వామ్యం అవుతున్నట్టు వస్తున్న వార్తల్లో కూడా నిజం లేదని చెప్పింది. తన పర్సనల్, ప్రొఫెషనల్ లైఫ్‌లో ఏదైనా ముఖ్యమైన విషయముంటే అందరితో షేర్ చేసుకుంటానంది.

మీనాక్షి చౌదరి ఇటీవలే మట్కాతో ప్రేక్షకుల ముందుకు రాగా బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. ఈ భామ మరోవైపు వెంకటేశ్-అనిల్ రావిపూడి కాంబోలో తెరకెక్కుతున్న సంక్రాంతికి వస్తున్నాం చిత్రంలో వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.



# 2025 ఫస్ట్ హాఫ్‌ను టేకోవర్ చేసిన ధనుష్..

## కుబేర సహా 3 సినిమాలు

కోలీవుడ్ స్టార్ యాక్టర్ ధనుష్ రాయన్ సక్సెస్‌తో హీరో కమ్ డైరెక్టర్‌గా సూపర్ ఫాంలో కొనసాగుతున్నాడు. ధనుష్ ప్రస్తుతం వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి శేఖర్ కమ్ముల దర్శకత్వంలో నటిస్తోన్న కుబేర కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. అక్కినేని నాగార్జున కీలక పాత్రలో నటిస్తున్నాడు. ధైర్యవంతులనే అదృష్టం వరిస్తుంది.. అంటూ చెదిరిన వెంట్రుకలు, మాసిన గడ్డంతో నవ్వుతూ కనిపిస్తున్న ధనుష్ లుక్, కుబేర గ్లింప్స్ నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. చాలా రోజుల తర్వాత ఎక్జయిటింగ్ న్యూస్‌ను షేర్ చేసింది ధనుష్ టీం. ఈ మూవీని ఫిబ్రవరి 21న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ చిత్రాన్ని ఏషియన్ సినిమాస్ బ్యానర్‌పై సునీల్ నారంగ్, పీ రామ్‌మోహన్ రావు సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. ఈ టాలెంటెడ్ నటుడు కథనందిస్తూ డైరెక్ట్ చేస్తున్న మరో మూవీ ఇడ్లికడై ణణ%4గా వస్తోన్న ఈ చిత్రంలో నిత్యమీనన్ హీరోయిన్‌గా నటిస్తుంది.ఈ చిత్రాన్ని 2025 ఏప్రిల్ 10న విడుదల చేయనున్నారు. ఆకాశ్ (డెబ్యూ) నిర్మిస్తోన్న ఈ చిత్రంలో అరుణ్ విజయ్, సత్యరాజ్, అశోక్ సెల్వన్, రాజ్‌కిరణ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీకి జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. వీటితోపాటు ధనుష్ ప్రొడ్యూసర్ కమ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న సినిమా %చీజుజుఖ%. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ లెక్కన ధనుష్ 2025 ఫస్ట్ హాఫ్‌ను మొత్తం టేకోవర్ చేసేశాడని అర్థమవుతోంది. ఇది ధనుష్ అభిమానులకు పండగే అని చెప్పాలి.



# మూడోసారి.. సూర్య, త్రిష కాంబినేషన్

కోలీవుడ్ హీరో సూర్య శివ దర్శకత్వంలో నటించిన కంగువ బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. కాగా సూర్య ఇక నెక్స్ట్ చేయబోయే సినిమాలపై ఫోకస్ పెట్టాడు. ఇప్పటికే స్టార్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వం లో సూర్య 44 సుధా కొంగర డైరెక్షన్‌లో సూర్య 43కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలిసిందే. వీటితోపాటు ఆర్జే బాలాజీ డైరెక్షన్‌లో సూర్య 45 కూడా చేస్తున్నాడు. కొన్ని రోజుల ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఏదో ఒక వార్త నెట్టింట వైరల్ అవుతూనే ఉంది. నవంబర్‌లోనే ఈ మూవీ సెట్స్‌పైకి వెళ్తుందని ఇప్పటికే ఓ అప్‌డేట్ తెరపైకి వచ్చింది. తాజాగా క్రేజీ న్యూస్ అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది. ఈ సినిమాలో సూర్యకు జోడీగా చెన్నై సుందరి త్రిష మరోసారి మెరువబోతుందని, దీనిపై అధికారిక రావడమే ఆలస్యమని ఇన్‌సైడ్ టాక్. ఇదే నిజమైతే సూర్య-త్రిష కాంబోలో రాబోయే మూడో సినిమా కానుంది. ఆర్జే బాలాజీ డైరెక్షన్‌లో చేయాల్సి ఉండగా.. ఇప్పుడు ఆ సినిమా స్థానంలో సూర్య 45 చేరిపోయింది. ఈ చిత్రానికి ఆస్కార్ అవార్డ్ విన్నర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.





# చైనాలో విజయ్ సేతుపతి మహారాజ

## రికార్డ్ స్క్రీన్లలో రిలీజ్

కోలీవుడ్ స్టార్ యాక్టర్ విజయ్ సేతుపతి కాంపౌండ్ వచ్చిన చిత్రం మహారాజ కురంగు బొమ్మై ఫేం నితిలన్ సామినాథన్ దర్శకత్వంలో మక్కళ్ సెల్వన్ 50గా వచ్చిన ఈ చిత్రం జూన్ 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలై వసూళ్ల వర్షం కురిపించింది. మహారాజ 28 రోజుల థియాట్రికల్ రన్ తర్వాత పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లోకి కూడా జులై 12న డిజిటల్ డెబ్యూ ఎంట్రీ ఇచ్చి.. ఇప్పటికే నెట్‌ఫ్లిక్స్ గ్లోబల్ చార్ట్స్‌లో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచింది. చాలా రోజుల తర్వాత మరోసారి వార్తల్లో నిలిచింది. మహారాజ ఇక చైనీస్ భాషలో సందడి చేయనుంది. చైనాలో భారీ స్థాయిలో విడుదలవుతూ అరుదైన ఫీట్‌ను ఖాతాలో వేసుకోబోతుందన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. తాజా సమాచారం ప్రకారం మహారాజ నవంబర్ 29న చైనా వ్యాప్తంగా 40 వేలకుపైగా స్క్రీన్స్‌లలో విడుదల కానుంది. చైనా ఫిలిం ప్రొడక్షన్ కంపెనీ Yi Shi Films అలీబాబా పిక్చర్స్‌తో భాగస్వామ్యమవుతూ చైనాలో భారీ సంఖ్యలో విడుదల చేస్తున్న భారతీయ సినిమాగా మహారాజ నిలువనుంది. మరి తెలుగు సినిమాను చైనా ప్రేక్షకుల ఎలా రిసీవ్ చేసుకుంటారనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# రామ్‌తో భాగ్యశ్రీ బోర్సే



టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి ఫేం పీ మహేశ్ బాబు డైరెక్షన్‌లో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ మూవీ పూజా కార్యక్రమాన్ని నవంబర్ 21న నిర్వహిస్తున్నట్టు ప్రకటిస్తూ మేకర్స్ విడుదల చేసిన ప్రీ లుక్‌లో సైకిల్‌ను తోసుకుంటూ వెళ్తూ క్యూరియాసిటీ పెంచుతున్నాడు రామ్. రాపో22గా వస్తోన్న ఈ మూవీకి సంబంధించి తాజాగా హీరోయిన్‌ను పరిచయం చేశారు మేకర్స్. ఈ చిత్రంలో మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. అందమైన ప్రయాణంలో భాగమవుతున్న భాగ్యశ్రీబోర్సేకు స్వాగతం పలుకుతూ మేకర్స్ విడుదల చేసిన స్టిల్ నెట్టింట వైరల్ అవుతోంది. టాలీవుడ్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తోంది. రవితేజ నటించిన మిస్టర్ బచ్చన్‌తో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పిన భాగ్య శ్రీ బోర్సే.. ఈ సినిమాలో అందాలు ఆరబోసినా బాక్సాఫీస్ వద్ద సినిమా ఢీలా పడిపోయింది. మరి రామ్ సినిమాతోనైనా బ్రేక్ వస్తుందేమో చూడాలంటున్నారు సినీ జనాలు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com